# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 1, సంచిక 12 | నవంబర్, 2021 | పుటలు 24


## ఈ సంచికలో...


సమాజ వార్తవాహిని................2

కీర్తి కిరీటాలు .................... 3-5

సంపాదకీయ పేజీ .................6

ముఖాముఖీ..........................7

బహిరంగ వేదిక.....................8

ఆలంబన క్షేత్రం............... 9-10

సౌభ్రాతృత్వ పేజీలు

- తెలంగాణ ....................11
- ఆంధ్ర ప్రదేశ్ .......... 12-14
- ఒడిశా ...................... 15
- పశ్చిమ బెంగాల్ .......... 15
- ఛత్తీస్ గఢ్.................. 16
- ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ......... 17
- కలం స్నేహితులు ........ 18

వివాహ వేదిక....................... 19

ప్రతిభాస్థలి......................20-22

భువన కరణం .....................22

మన సంపదలు....................23

ఐక్యవేదిక విశేషాలు .............24


## (క)రణ చైతన్యం

ఒక జాతి విచ్చిన్నం భరించ లేనిది
ఒక జాతి పతనం సహింపరానిది
ఒక జాతి అలసత్వం దుర్భాగ్యమైనది
ఒక జాతి అదృశ్యం అసాధారణమైన ది

అన్ని జాతులు మెచ్చినజాతి
అన్ని జాతులులను మెప్పించిన జాతి
తలలో నాల్కలమెదిలిన జాతి
ఆదరింపులతో అలసిన జాతి
అదిరింపులకు చెదరని జాతి
అన్యులు మేలే కోరిన జాతి
ఊరి పేరు తన మారు పెరుగ
మురిసి మురిసి మరి మెరసిన జాతి
చిత్కారాలకు గురి అయ్యిందా
తన వూరికి దూరం అయ్యిందా!!

గురుపై బ్రతికి నా బ్రతుకు బరుపై
శ్రేష్ఠ కరణమై దిన దిన రణమై
కాల ప్రవాహపు వరదలొ చిక్కి
చెట్టొక పిట్టై చెల్లాచెదురై
గడిచిన బ్రతుకు దినదినగండం
ఎన్నాళ్లకు ఆరని అగ్నిగుండము
చేయాలి రణం! చేయాలి రణం!!
ఘర్జించాలిక ఓ శిష్టకరణం!!

కూలిపోరాదు అశల శిఖరం
ఒరిగిపోరాదు ధృడనిశ్చయం
మరచిపోరాదు మమతల బంధం
ముగిసిపోవాలి కుయుక్తల పర్వం
రావాలి మనలో రణ చైతన్యం
కావాలి నీవొక వుగ్రనరసింహం!!

ప్రగతి పదంలో దారులెన్నొ
నడిచేకాలపు తీరులెన్నొ
అన్నిదూరం ఆశలే నేరం
మన జీవితాలే ఎందుకు భారం ??
పిడికిలి పట్టి పరుగులు తీసి
ఏక తాటిపై ధాటిగ నడచి
సాధించాలి మనం మన ఓబీసీ (OBC)
కరణం కిరణమైవెలుగుల మెరుపై
చూపించాలి రణ చైతన్యం!
కరణ చైతన్యం!!
మన చైతన్యం!!

*తుంబలి పట్టాభి రామయ్య*
*పట్నాయక్ (టిపిఆర్)*
*సిమిలిగూడ ఒడిశా*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

# సమాజ వార్తవాహిని

## కరణం కులానికి గుర్తింపు లేదు

అఖిల భారత కాయస్త మహాసభ అధ్యక్షులు,ఎక్స్ సెంట్రల్ మినిస్టర్ శ్రీ సుబోధ్ కాంత్ సహాయ్ గారికి కరణం కులానికి గుర్తింపు లేదు అనే వినతిపత్రం ఈరోజు అందించడం జరిగింది.

ఆయన శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన ఆయనను ఎయిర్పోట్ కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆయన కూడా చాలా బాగా స్పందించి ఆయన తగు చర్యలు తీసుకుంటాం అని మనవి చేశారు. కరణం కులస్తులు అందరూ కూడా కాయస్తులే అని ఆయనకు వినతిపత్రం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మన కరణం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అషోక్ కుమార్ గారు, కార్యదర్శి రమణన్ గారు, కోశాధికారి గా నేను,శరవణన్ గారు పాల్గొన్నారు.



## కాయస్థ ఎన్సైక్లోపీడియా హైదరాబాద్ లో విడుదల

అఖిల భారత కాయస్థ మహాసభ (ఎబికెఎం) తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ అధ్యాయం కాయస్థ సమాజం వారి ఉత్తర-దక్షిణ సమావేశాన్ని నిర్వహించి, "కాయస్త్, యాన్ ఎన్ సైక్లోపీడియా ఆఫ్ అన్ టోల్డ్ స్టోరీస్" పేరుతో పుస్తకం విడుదల కార్యక్రమానికి, హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి ఇనిస్టిట్యూట్ యొక్క ఆడిటోరియంలో ఆదివారం, అక్టోబర్ 17, 2021 న ఆతిథ్యం ఇచ్చింది.

కేంద్ర మాజీ మంత్రి శ్రీ సుబోధ్ కాంత్ సహాయ్ (అఖిల్ భారతీయ కాయస్థ మహాసభ అధ్యక్షులు), శ్రీ ఆర్ కె సిన్హా (అంతర్జాతీయ కాయస్థ మహాసభ అధ్యక్షులు) ఈ సందర్భానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

అంతేకాకుండా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లోని కాయస్త్ సమాజానికి చెందిన పూర్వ స్థిరవాసుల (సుమారు 2500 సంవత్సరాల పూర్వ స్థానిక దక్షిణ భారతీయులు) మరియు తరువాత స్థిరవాసుల (200 సంవత్సరాల క్రితం ఉత్తర భారతదేశం నుండి) ప్రతినిధులుగా గమనార్హమైన జన సమూహం ఈ కార్యక్రమానికి హాజరైంది.

స్వాగత ప్రసంగం శ్రీ డివి కృష్ణారావు గారు, ధన్యవాద ప్రసంగం శ్రీ కొట్టకి సందీప్ గారు ఇచ్చారు.




## ఆంధ్రకోస్తా ఆన్లైన్ దినపత్రిక

మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ నౌపడ సత్యన్నారాయణగారి సంపాదకత్వంలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా దేశరాజధానిన్యూఢిల్లీ నుంచి వెలువడుతున్న ఆంధ్రకోస్త ఆన్ లైన్ దినపత్రిక డైలీ..మీరు ఈ లింకులో చూడండి.. లేటెస్ట్ వార్తలను చదవండి..

https://andhracoastanews.com

మిగిలిన చాలా ఆన్ లైన్ పత్రికలు అన్ సెక్యూర్డు వెబ్ సైటులో ఇస్తున్నాయి.. కానీ ఈ పత్రిక సెక్యూర్డు వెబ్సైట్ (https:/)లో అందిస్తున్నారు

మీ అభిప్రాయాలు.. సూచనలు.. తెలపండి. వాట్సాప్ నెంబరు శ్రీ నౌపడ సత్యన్నారాయణ 98682 19008




## పద్మశ్రీ మొదటి పాట లక్ష దాటిన వీక్షణలు

"పద్మశ్రీ" చిత్రం యొక్క మొదటి పాట విడుదల అయిన వారం లోపు లక్ష వీక్షణలు దాటిన సందర్భంగా మన బంధువులు శ్రీయుతులు బాసంగి సురేష్, డబ్బీరు గోవిందరావు (సాహిత్యం); సతీష్ మరుపల్లి, కిశోర్ పక్కీ, అల్లెన హర్ష, రావిపల్లి సంధ్యా రాణి (కళాకారులు); సదాశివుని శిరీష (నిర్మాత); మణిపాత్రుని నాగేశ్వరరావు (కళ); కొండవలస జగదేవ్ (డబ్బింగ్); మురళీధర్ పట్నాయక్, సిఎ కస్పా వేణుగోపాల్, రాజేంద్ర పట్నాయక్ (న్యాయ సలహాదారులు); పక్కీ సురేష్, పక్కీ హారిక (ఆర్థిక సలహాదారులు); షేడ్ మ్యూజిక్ కంపెనీ ఎండి బలివాడ దేవి ప్రసాద్, శివ పట్నాయక్ గార్లకు మరియు ఇతర 20+ కళాకారులు, టెక్నీషియన్లకు అభినందనలు.




*- సినీ దర్శకులు*
*ఎస్.ఎస్.పట్నాయక్*

# కీర్తి కిరీటాలు

## డా. బగ్గాం హిందీ ప్రచార సభకు ఎన్నిక

శిష్టకరణ ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యులు, శ్రీకాకుళం వాస్తవ్యులు డా. బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్ గారిని దక్షిణభారత హిందీ ప్రచారసభ శ్రీకాకుళం జిల్లా కన్వీనరుగా నియమించినందులకు అభినందనలు



## "సేవా రత్న" మూర్తి కి గాంధీజీ పురస్కారం



బొబ్బిలి మండలంలోని జగన్నాధపురం పురమునకు చెందిన శిష్టి కరణం వెల్ఫేర్ అసోసియేట్ ప్రచార కార్యదర్శి మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక అధ్యక్షులు శ్రీ పక్కి రవిశేఖర్ సత్యనారాయణ మూర్తి (కలం మూర్తి) గారికి మునియేటి రచయితల సంఘం పెనుగంచిప్రోలు వారు అంతర్జాల సాహితీ వేదిక ద్వారా గాంధీ జయంతి రోజున గాంధీజి పురస్కారం అందించి జ్ఞాపికను బహూకరించమని ఆ సంస్థ అధ్యక్షులు ముక్క సత్యనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మూర్తి గారు పలు సాహితీసేవలు చేస్తున్న




విశేష కృషిని గుర్తించి పొందారు. గత మూడు సంవత్సరాలుగా సామాజిక సేవ, సాహిత్యసేవ, ఎన్నో పుస్తక ముద్రణలు, కవులు రాసిన కవితలను పేపర్లో వేసి, ప్రతిరోజూ ఏదో ఒక అంశంపై (చిత్రకవిత్వం, పద్యమంజరి, వచన కవిత్వం మొ॥) జూమ్ మీటింగ్ లు పెట్టడం జరుగుతుందని తెలిపారు. కవులందరినీ ప్రోత్సహించినందుకు గాను ఈ గాంధీజి పురస్కారం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## శ్రీ దివాకర్ గారికి మదర్ థెరిస్సా ఫౌండేషన్ ప్రశంస

ఈ కరోనా కష్టకాలం లో తమ ఆరోగ్యానికి లెక్కచేయకుండా సమాజ శ్రేయస్సే ముఖ్యంగా భావిస్తు, తమకర్తవ్య బాధ్యత లు మరొకరికి మార్గదర్శం కావాలని తెలియజేస్తూ, ఎటువంటి లాభాపేక్షకు ఆశించకుండా శ్రీ దుగ్గివలస దివాకర్ గారు చేసే సేవ దైవ సంకల్పంగా భావిస్తున్నాము.

గుర్తింపుగా శ్రీమతి గొర్లె సత్యవతి గారు మెంబెర్ అఫ్ పార్లమెంట్, గౌ మాధవ్ గారు ఏం ఎల్ సి గారి చేతుల మీదుగా మదర్ థెరీసా ఫౌండేషన్ అనకాపల్లి వారు ఇచ్చే ప్రశంసా పత్రాన్ని అందుకున్న శిష్టకరణ సినీ దర్శకులు శ్రీ దుగ్గివలస దివాకర్ గారికి లేఖ హృదయ పూర్వక అభినందనలు.



## శ్రీ బి వి పట్నాయక్ గారికి బాలల సాహిత్య పురస్కారం



బాలసాహిత్యం రాయడం అందరికీ చేతకాదు.. కొద్దిమందికే బాలల మనసుకు హత్తుకొనే విధంగా రాయడం బాగావస్తుంది.

అలాంటి అతికొద్దిమందిలో ఒకరు పార్వతీపురానికి చెందిన మన శిష్టకరణసాహితీవేత్త శ్రీ బి వి పట్నాయక్ గారు. వీరు రాసి ప్రచురించిన బాల సాహిత్య కథాసంపుటి "పిల్లకోతి సింగారం-తల్లికోతి మమకారం" పుస్తకానికి సాహితీలహరి సంస్థవారు ప్రతియేడూ అందజేస్తున్న కీ.శే మంచిపల్లి సత్యవతి జాతీయబాలలసాహిత్య పురస్కారం 2021 సంవత్సరానికిగాను యిస్తున్నట్లు ప్రకటించారు.

రచయిత శ్రీ బి వి పట్నాయక్ గారికి అభినందనలు

## శ్రీ ప్రసాదరావు కో ఆప్టెడ్ మెంబెర్ గా ఎన్నిక

మన శిష్టకరణ ప్రముఖులు, యువ రాజకీయ నాయకులు, ఆనందపురం మండలంలో బిజేపీ పార్టీ ప్రముఖ నాయకులు వెల్లంకి వాస్తవ్యులు శ్రీ పి వి వి ప్రసాదరావు పట్నాయక్ గారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు, ఎంపీపీ స్కూల్, వెల్లంకి విద్యాకమిటీ కి కో ఆప్టెడ్ మెంబర్ గా ఎన్నికకాబడడం గర్వకారణం. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



## శ్రీ భోగెల ఉమాకవి కి సాహిత్య అవార్డు

అమరావతి తెలుగు భాషాపరిశోధనా కేంద్రం, మోక్షజ్ఞ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి హెచ్. రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ అవార్డు అంద జేశారు. గత సంవత్సరం మోక్షజ్ఞ సాహిత్య వెబ్సైట్ లో తెలుగు భాషాభివృద్ధి పై నిర్వహించిన కవిసమ్మేళనం లో శ్రీకాకుళం కి చెందిన కవులు శ్రీ భోగెల ఉమామహేశ్వరరావు, పి.వి దుర్గాప్రసాద్, బి.వి గణేశ్వరరావు, అరసవల్లి మోహనరావు, పొట్నూరు గిరీష్ లకు ఈ అవార్డు లు అందజేసారు. ఈ సందర్భంగా సమావేశం హోటల్ సన్ రైజ్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ పొట్నూరు జగన్మోహనరావు రచించిన "అక్షరసత్యాలు" పుస్తకాన్ని సభ లో ఆవిష్కరించారు. పుస్తకాన్ని పులఖండం శ్రీనివాసరావు సమీక్షించారు.



# కీర్తి కిరీటాలు

## శ్రీ గోవింద రావు గారికి బ్రావో వరల్డ్ రికార్డు సర్టిఫికేట్

గ్రంథాలయాల స్థాపనలో చేసిన సేవలకు గాను కింతలికి చెందిన ఉపాధ్యాయుడు డబ్బిరు గోవింద రావు గారికి బ్రావో బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను ఏపీ అసెంబ్లీ స్పీకర్ శ్రీ తమ్మినేని సీతారాం అందజేశారు.

"విద్యాదానం" ప్రధాన లక్ష్యంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దాతల నుండి గ్రంథాలయాలకు పుస్తకాలను విరాళంగా అందజేస్తూ, గ్రామీణ మరియు సెమీ అర్బన్ ప్రాంతాలలో గ్రంథాలయాలను నెలకొల్పుతూ, గ్రంథాలయాలకు పుస్తకాలను అందజేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న డాక్టర్ డబ్బిరు గోవిందరావు గారికి లేఖ అభినందనలు తెలియజేస్తోంది. అతని కార్యకలాపాలు 10-10-2021 నాటి ప్రముఖ ఆంగ్ల దినపత్రిక THE HINDUలో బాగా కవర్ చేయబడ్డాయి.



## డా. సురేష్ గారికి "ప్రాణదాత-లైఫ్ సేవర్" అవార్డు

2021 అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి రోజున విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్‌లో గాంధీ జయంతి రోజున ఇంటర్నేషనల్ నాలెడ్జ్ అండ్ ఆపర్చునిటీస్ నెట్‌వర్క్ (ఐకాన్) ద్వారా "మహాత్మా గాంధీ మెమోరియల్ కోవిడ్ వారియర్ అవార్డు" ప్రదానం చేసినందుకు పరోపకారి, సేవా యోధులు, మన శిష్టకరణం ప్రముఖ వ్యక్తి డాక్టర్ కుప్పిలి సురేష్‌గారికి లేఖ అభినందనలు. ఈ అవార్డును డాక్టర్ సురేష్‌కి "ప్రాణదాత-జీవన సేవర్"గా అందించారు మరియు గాంధీ జయంతి రోజున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో IKON జనరల్ సెక్రటరీ శ్రీ రక్షణ్ కాశీ చేతుల మీదుగా అందజేశారు



## కెనరా బ్యాంక్ తెలంగాణ హెడ్‌గా శ్రీ కేహెచ్ పట్నాయక్

కెనరా బ్యాంక్ తెలంగాణ రాష్ట్ర విభాగం హెడ్‌గా శ్రీ కేహెచ్ పట్నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈ పదవిలో కొనసాగిన సీజీఎం శ్రీ వీరభద్రారెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికారు. చిత్రంలో 'సాక్షి' సీఈవో శ్రీ వినయ్ మహేశ్వరి, డైరెక్టర్ శ్రీ ఏఎల్ఎన్ రెడ్డి ఉన్నారు.



## ప్రథమ బహుమతి విజేత శ్రీ శివాజీ పట్నాయక్

మెట్రో ఉదయం తెలుగు దినపత్రిక నిర్వహించిన ఉదయ సాహితీ వేదిక వారి ఛాయా చిత్ర కవితలు లో శ్రీ శివాజీ పట్నాయక్ ప్రథమ బహుమతి గెలుచుకున్నారు.



ప్రథమ విజేత

అనంత విశ్లేషణం

బొమ్మల రూపు రేఖలు ,
చూడ ముచ్చట గొలిపే!
అద్భుతం ,ఆనంద దాయకం
సుందర నందన వనం
విచిత్ర విద్యారం,బ్రహ్మాండ మండలంగ
తీర్చిదిద్దుకున్న
బొమ్మల కొలువు వైనం
ముద్దులు గొలిపే ముద్దు గొమ్మ
లు,మమతలనురాగ బంధం
మతాలు ముచ్చటగ కలివిడి
తనం,ముక్కోటి దేవతలా సనం
ముత్యాల పందిరిలో వేద జల్లుల వర్షం
కాన వచ్చుటకై గగుర్పాటు గొలి
పే మేను-
ఉట్టి పడినట్లే,దేశ సంస్కృతి
సాంప్రదాయం,శిల్ప కళల వైవి
ధ్యం,విశిష్ట ప్రతిష్టాత్మకం
పురాణ,ఇతిహాస గాధల చిత్ర
దర్శనం,ముత్తైదువుల ఆశీస్సు
ల నిండు తనం
మనోధైర్యంతో బొమ్మల కొలు
వు ,అనంత విశ్లేషణం

డా.పి.సింహా చలం

విశాఖపట్నం


## ఎల్.ఐ.సి లో శ్రీ బి.సి పట్నాయక్ ఎం.డి గా పదోన్నతి

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) అక్టోబర్ 1, 2021 నుండి శ్రీ బి.సి పట్నాయక్ ను ఎండి ర్యాంక్ కు పదవీవృద్ధి చేస్తున్నట్లు ప్రకటించింది.

శ్రీ పట్నాయక్ 1986 లో ఎల్ఐసిలో ప్రత్యక్ష నియామక అధికారిగా చేరారు. ఎండిగా బాధ్యతలు చేపట్టడానికి ముందు, అతను ముంబైలోని కౌన్సిల్ ఫర్ ఇన్స్యూరెన్స్ ఒంబడ్స్ మెన్ (సిఐఒ) సెక్రటరీ జనరల్ గా ఉన్నారు.



## శ్రీమతి కీర్తి పట్నాయక్ కు సన్మానం



గాంధీ జయంతి వారోత్సవ వేడుకలు సందర్భంగా 8-10-2021 నాడు శ్రీబాపూజీ గ్రామీణ అభివృద్ధి సంఘం విజయనగరం జిల్లా బూసాయవలస గ్రామంలో అబ్దుల్ కలాం స్టేట్ కన్వీనర్ శ్రీ మమ్ముల తిరుపతిరావు గారు గాంధి విగ్రహం ఆవిష్కరణ చేసి ఉత్తమ సంఘసేవకురాలిగా మన శిష్టకరణ ప్రముఖులు, సంఘసేవకురాలు, శ్రీదేవి విజ్ఞానజ్యోతి పరిష్కార్ ఛారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ గారిని సన్మానం చేశారు.

లోక్ సత్తా అధ్యక్షుడు శ్రీ భీశెట్టి బాబ్జీ గారు, బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీ నరసింహరాయుడు గారు, గ్రామీణ డాక్టర్లు సంఘం అధ్యక్షులు శ్రీమతి సుగుణ గారు చేతులు మీదుగా ఈ సన్మానం జరిగింది. శ్రీమతి కీర్తిపట్నాయక్ గారికి అభినందనలు తెలుపుదాం.

# కీర్తి కిరీటాలు

## పాఠ్యపుస్తకాల ఎడిటర్స్ గా శిష్టకరణం ఉపాధ్యాయులు

మన శిష్టకరణం లెక్చరర్లు/ఉపాధ్యాయులు, శ్రీ సదాశివుని తిరుమల చైతన్య, ప్రిన్సిపాల్, డైట్, వామరవిల్లి, జీవశాస్త్ర సబ్జెక్టుకు ఎడిటర్ గా ఎంపికైనందుకు, తెలుగు ఉపాధ్యాయులు శ్రీ కుప్పిలి వెంకట రాజారావు, సత్యవరం, ఎస్.సి.ఇ.ఆర్.టి. 8వ తరగతి పాఠ్యపుస్తకాలకు రచయితగా ఎంపికైనందుకు, మరియు శ్రీ సీతారామేశ్వరి బి, బయో సైన్స్ టీచర్, 7వ తరగతి పాఠ్యపుస్తకాలు వ్రాయడానికి ఎంపికైనందుకు, అభినందిద్దాం


పాఠ్యపుస్తక రచయితలుగా
పది మందికి అవకాశం

వీరఘట్టం, న్యూస్‌టుడే:. రానున్న విద్యా సంవత్సరంలో అందుబాటులోకి తీసుకురానున్న 8వ తరగతి కొత్త పాఠ్యపుస్త కాలను సిద్ధం చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ మేరకు జిల్లాకు చెందిన ఒకరికి సంపాదకుడిగా, పది మందికి రచయితలుగా ఎస్‌సీఈఆర్‌టీ అవకాశం కల్పించింది. వమర వల్లి ఉపాధ్యాయ శిక్షణ సంస్థ(డైట్) ప్రధానాచార్యులు ఎస్. తిరుమల చైతన్య జీవశాస్త్రం పాఠ్యపుస్తకానికి సంపాదకులుగా ఎంపికయ్యారు. డైట్ సీనియర్ అధ్యాపకులు వై. హేమసుందర రావు, ఉపాధ్యాయుడు ఎస్. ఉమామహేశ్వరి(ఇప్పిలి జడ్పీ ఉన్నత పాఠశాల), కె. శ్రీనివాసరావు(బ్రాహ్మణతర్లా) జీవశాస్త్రం పాఠ్యపుస్తక రచయితలుగా ఎంపికయ్యారు. ఆంగ్ల పాఠ్యపుస్తక రచయితలుగా ఎ. దామోదరరావు(మందరాడ), ఎస్. జయ కృష్ణ(వంగర), హిందీలో ఐ. సంతోశ్‌కుమార్(సుందరాపురం),

## శ్రీ శ్రీధర్ కు గాంధీ సేవారత్న అవార్డు

సామాజిక కార్యకర్త, మన సంస్కృతి కళా సంస్థ అధ్యక్షులు, తిరుపతి, శ్రీ అవిలాల శ్రీధర్ గారికి అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జాతీయ మహాత్మా గాంధీ సేవారత్న అవార్డును, బోధన, సామాజిక సేవ, సాహిత్యం మరియు కళా రంగంలో ఆయన చేసిన అద్భుతమైన, దోషరహిత మైన మరియు ప్రధాన సేవలకు ప్రశంసిస్తూ, మనమ్ ఫౌండేషన్ వారు ప్రదానం చేశారు.




## "మా" ఇ. సి. మెంబెర్ గా శ్రీమతి శ్రీలక్ష్మి గెలుపు



మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికలలో మన శిష్టకరణాల నటి శ్రీమతి శ్రీలక్ష్మి, మంచు విష్ణు పానెల్ లో ఈసీ సభ్యురాలుగా గెలిచారు.

లేఖ తరఫున అభినందనలు.

## శ్రీహర్షకు ఏపీపీజీఈ సెట్ లో 9వ ర్యాంక్



తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించిన ఏపీపీజీఈ సెట్ పరీక్షలో, ఎంవీపీకాలనీ సెక్టర్-10లో నివాసముంటున్న శ్రీ రావివల్లి శ్రీహర్ష 9వ ర్యాంక్ సాధించి సత్తా చాటారు. భవిష్యత్తులో బయోటెక్నాలజీలో పీహెచ్‌డీ చేయాలని ఉందన్నారు.

## "కృషి ఐఏఎస్ అకాడమీ"ని స్థాపించిన తండ్రి పుత్రుల ద్వయం

శ్రీ బద్రిమహంతి వెంకట రావు (చోడవరం ఏడమ్స్ మాష్టర్) గారు ఈపేరు తెలియని బంధువులు ఉండరు.

జ్ఞానం ఎంత పంచితే అంత పెరుగుతుంది. తీసుకున్నవారు అభివృద్ధి చెందితే ఇచ్చిన వారి తృప్తి వారు అనుభవించాల్సిందే. మనకు వర్ణనాతీతం.

ఆ కోవకి చెందినవారే మన "మాష్టారు"

చోడవరం లో ఏడమ్స్ స్కూలు స్థాపించి దశాబ్దాలుగా వేలాదిమందికి విద్యావితరణచేసి విద్యార్థులు దేశవిదేశాల్లో ఇంజనీర్లుగా డాక్టర్లు గా సైంటిస్టులు గా అభివృద్ధి చెంది మన్ననలు అందుకుంటుంటే ఆయన అనుభవిస్తున్న ఆత్మతృప్తి మరెవరూ పొందలేనిది

అయితే ఆ తృష్ణ అంతటితో చల్లారలేదు.

పెద్దకుమారుడు ని డాక్టరుని చేసి సబ్బవరంలో ఆసుపత్రి నిర్మించి అనేక మందికి ఆరోగ్య ప్రదాతగా మలిచారు

చిన్నకుమారుడిని తన విద్యారంగంలో నిపుణిడిగా తయారు చేసి మరింత మంది వుజ్జీలను జతచేసి భావి విద్యార్థుల ను ఐఎఎస్, ఎపిఎస్, ఐఆరెస్ లాంటి అఖిల భారత స్థాయిలో కేడర్ లకు మరియు రాష్ట్ర పరిధిలోని గ్రూప్1,2 లాంటి ఉన్నత ఉద్యోగార్థులకు శిక్షణ ఇవ్వడానికి ఎం.వి.పి. కోలనీ, సెక్టర్ 1 లో , (వెంకోజి పాలెం ఎంవీపి డబుల్ రోడ్డు మార్గంలో) అభిరుచి స్వీట్స్ కి ఎదురుగా కృషి ఐఎఎస్ అకాడమి పేరుతో ఓ సంస్థను స్థాపించారు.

నన్నయ విశ్వవిద్యాలయం విశ్రాంత వైస్ ఛాన్సలర్ శ్రీ ముర్రు ముత్యాల నాయుడు గారి చేతుల మీదుగా ప్రారంభించబడిన ఈ విద్యా సంస్థ తక్కువ మంది విద్యార్థులతో ప్రతి విద్యర్థికి మెంటర్ ఉండే విధంగా హేతుబద్ధమైన ఫీజుల తో చక్కని అవకాశం కల్పించారు

మన సామాజిక వర్గంలో ఈ రంగాలలో మనం అరుదు లేదా అసలు లేమనే చెప్పాలి

అందరం ఈ అవకాశం ఉపయోగించుకుందాం

ఆర్థికంగా వెనుకబడిన మన సామాజిక వర్గానికి మాత్రం ఇది "మన మాష్టారి బడి"-- వారికి "లేఖ" అభినందనలు



## శ్రీ తిరుమలరావుకు కలాం క్విజ్ ప్రశంసాపత్రం

రాజాం మండలం, కొత్తవలస యుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు, క్విజ్ విజేతగా నిలిచి, అబ్దుల్ కలాం ప్రశంసాపత్రం పొందారు.

ఈ మేరకు రాష్ట్రీయ సేవా యోచనా జాతీయ క్విజ్ నిర్వాహకులు ఉమాంగ్ వెర్మా, ఆఫీసర్ వి.విపిన్ లు తిరుమలరావుకు డిడబ్ల్యూకెడిజేఈ సిఈఓ గుర్తింపు సంఖ్యను కేటాయిస్తూ ప్రశంసాపత్రాన్ని అందజేసారు.



# సంపాదకీయ పేజీ

## మానవ సంబంధాలు



శిష్టకరణ కుల బంధువులకు హృదయ పూర్వక నమస్సుమాంజలి...

ఈ రోజు మనము మానవ సంబంధాలు గురుంచి, వాటిలో రకాలు గురుంచి వివిధ పుస్తకాలలో చదివినవి, క్రోడీకరించి తెలుసుకుందాం.

కాలంతోపాటు మానవ సంబంధాలు అడుగంటుతున్నాయి. అనుబంధాలు, అనురాగాలు ఆర్థిక అవసరాలచుట్టూ పరిభ్రమిస్తున్నాయి. మనం చేసే స్నేహాలు, మన చుట్టూ ఉన్న మనుషులే ఇలాంటి వైఖరులు ప్రబలడానికి కారణం.

వస్తువులు జడ పదార్థాలు. వాటిని మనం అంగీకరించినా, ఇష్టపడక పోయినా, ద్వేషించినా మనలోనే అలజడి రేగుతుంది. వాటి నుంచి ఎలాంటి ప్రతిక్రియ ఉండదు, రాదు. మరి మనుషుల విషయంలో అలా కాదు. మనం ప్రదర్శించే రాగద్వేషాలకు అనుగుణంగా అవతలి వైపు నుంచి కూడా ప్రతిక్రియ ఉంటుంది. మనం ఏది ఇస్తే.. ఫలితంగా మనకు అదే వస్తుంది.

స్వభావాలను బట్టి ఈ సృష్టిలోని మనుషులను ఎనిమిది తరగతులుగా విభజించాడు పరమాత్మ.

1. ప్రథములు - సుహృతులు: వీరి పేరులోనే మంచి నడవడి ఉన్నది. మంచి హృదయంతో ఉంటారు. ఎదుటివారికి ఎప్పుడూ ఉపకారం చేయాలనే తత్వం కలిగి ఉంటారు. చెడు, అపకారం అంటే వీరికి తెలియదు.

2. రెండోది - మిత్రులు: మిత్రత్వం గొప్ప పదం. కల్మషం లేనిదే స్నేహం! ఆపదలలో, కష్టాలలో ఆదుకునే వాడే అసలు సిసలైన మిత్రుడు. స్నేహితుల మధ్య అంతరాలు ఉండవు. కులం, ధనం, ఆడ, మగ ఇటువంటి వివక్షకు తావుండదు. స్నేహానికి వయోపరిమితులు కూడా అడ్డుకావు. ‘బతికి బంధువు ఇంటికి, చెడి స్నేహితుడి ఇంటికి’ అనే సామెత స్నేహం గొప్పదనాన్ని తెలియజేస్తుంది. కానీ, కాలచక్రంలో స్నేహం కూడా ఆర్థిక అవసరాల నలిగిపోతుండటం బాధాకరం.

3. మూడో రకం - ఉదాసీనులు: అంటే తటస్థులు. వీరు ఎవరి పక్షమూ ఉండరు. ఎవరికీ కొమ్ముకాయరు. జరిగే విషయాలను కేవలం సాక్షిగా చూస్తూ ఉండిపోతారు. ఏది ఎలా జరిగినా పట్టించుకోరు.

4. నాలుగో రకం - మధ్యస్థులు: ఇద్దరి మధ్య తగాదా వచ్చినపుడు న్యాయం చెబుతారు. వీరు కూడా ఎవరి పక్షమూ వహించరు. వీరి దృష్టిలో ఇద్దరూ కావాల్సిన వారే!

5. ఐదో రకం - ద్వేషులు: వీరికి ఈ లోకంలో ఎవరూ గిట్టరు. ఒక రకమైన మనసత్వం కలిగి ఉంటారు. ఎదుటివారు ఎదుగుతుంటే ఓర్వలేరు తామే బాగుపడాలి, ఇతరులు నాశనం కావాలని కోరుకుంటారు. డబ్బున్న వాళ్లనే అభిమానిస్తారు. వారితోనే సంబంధాలు నెరుపుతారు. ఒక విధంగా చెప్పాలంటే భారతంలో దుర్యోధనుడి లాంటి వారన్నమాట.

6. ఆరో రకం - బంధువులు: వీరు అందరినీ కావాలి అనుకుంటారు. అందరూ తమ వారేనని తలుస్తూ ఉంటారు. తన అనుకున్న వారిని అవసరానికి ఆదుకుంటారు.

7. ఏడో రకం - సాధువులు: వీరు చాలా మృదుస్వభావులు. ప్రతి చిన్న విషయానికీ కదిలిపోతారు. కష్టం కలిగించే వార్త విన్నా, దృశ్యం చూసినా విచలితులు అవుతారు. వీరి హృదయం కోమలంగా ఉంటుంది.

8. ఎనిమిదో రకం – పాపేషు: అంటే పాపులు. వీళ్లకు దైవప్రీతి, పాపభీతి ఉండదు. పాపాలు చేస్తూ ఉంటారు. జాలి, కరుణ ఉండవు. జీవితమంతా తప్పులు చేస్తూనే ఉంటారు. చివరకు అర్థంతరంగా తనువు చాలిస్తారు.

ఇలా మనుషుల్లో రకాలను చెబుతారు. ఇందులో సుహృతులు, సాధువులు, బంధువులు చెప్పుకోదగిన వారు. ఇలాంటివారితో అనుబంధం కొనసాగించాలి.

వారి నుంచి ప్రేరణ పొంది మనమూ ఆ విధంగానే నడుచుకోవాలి.

అన్నిటిని మించి... కన్న తల్లిదండ్రుల ప్రేమ, వాత్సల్యం, దయ వెలకట్టలేనివి.

వారి మనసు గుర్తెరిగి మన ప్రవర్తన ఉండాలి.

సాటి మనుషులను ప్రేమతో జయించాలి.

అనురాగంతో దగ్గర చేసుకోవాలి.

అప్పుడు. . . .

ఈ జగమంతా వసుధైక కుటుంబమే!

లోకా సమస్తా సుఖినోభవన్తు!

అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అని ఐక్యవేదిక, "లేఖ" అభిలాషిస్తుంది.

- అందరి బంధువు జె వి చంద్రబాబు

## మీకెందుకు ఈ రణం?



హిందూ తెలుగు శిష్టకరణం
మీలో మీకెందుకు ఈ రణం

మన దేశం భారతదేశం
హిందువులు ఎక్కువగా ఉన్న దేశం
బలమైన హిందూ రాజులు స్పర్ధలతో
ఒకరికొకరు చంపుకుని
తమ సామ్రాజ్యాల్ని
విదేశీయులకిచ్చిన చరిత్రమనది

మన రాష్ట్రం తెలుగురాష్ట్రం
మనం తెలుగువారం
సాటి తెలుగువాడు ఎదిగితే చూడలేం
అసూయతో వాడిపతనానికి
పాటుపడతాం..
వాడూ ఊరుకోడుకదా మరి
అలా తెలుగువాడు పతనమై
అరవవాడిని గొప్పోడుగచేశాడు.

మనం శిష్టకరణాలం
సాటి శిష్టకరణం ఎదుగుతుంటే
చూసి తట్టుకోలేం
వాడినెలాగైనా ఎదగకుండా చేస్తాం..
అయితే వాడూ ఊరుకోడుకదా..
శిష్టకరణేతరుడుని గొప్పగా చేస్తాడు.
ఇది మన సహజగుణం

దీనిని మార్చాలని
వీలైతే
ప్రయత్నించండి.
సాధ్యంకాకపోతే
గుర్తుంచుకోండి
అది మన సహజస్వభావమని

ముందుగా అనైక్యతతో
ఉన్న హిందువులం
తరవాత అనైక్యతతో ఉన్న
తెలుగువారం
అటు తరవాత అనైక్యతతో
ఉన్న శిష్టకరణాలం

ఈ సహజ స్వభావంతోనే
సహజీవనంచేయాలి.
అభివృద్ధికి పాటుపడాలి
కనీసం శిష్టకరణాల అనాథలకు
పేదలకు ఏ దిక్కూలేని వారికి
సాయంచేసి
మానవసేవే మాధవసేవ
అని భావించి మంచి
శిష్టకరణం అనిపించుకోవడానికి
తాపత్రయపడు.

*- సదాశివుని లక్ష్మణరావు*

## కరణాలమి మేము



దేశభక్తులం... ధర్మరక్షులం
ముక్తిమార్గపట్టాభిషిక్తులం...
కరణాలమి ...
ధర్మయోగులం.

దేశరక్షణకు కత్తిపట్టెదము
ధర్మరక్షణకు కలం పట్టెదము
దేశంకోసం... ధర్మం కోసం
సర్వస్వమ్మును విడిచిపెట్టెదము...

|| కరణాలమి ||

కర్మయోగులం...
ధర్మయోగులం...
దానయోగులం...

ఇదం పుస్తక జ్ఞానం
ఇదం క్షాత్రమని...
దమ్ముచూపిన...
ధర్మధీరులం...

|| కరణాలమి ||

తలపైమకుటము
దాల్చకున్నను...
రాజ్యములేలిన
మహారాజులం
మొలలో ఖడ్గము
మోయకున్ననూ...
రణమున దూకిన
చండప్రచండలం ...

|| కరణాలమి ||

కళారంగంలో కదంతొక్కిన కర్మ వీరులం...
కవనజగతిలో కాళిదాసులం
భక్తి పథములో రామదాసులం...

|| కరణాలమి ||

నిత్యయోగులం
సత్యాన్వేషణ సరాగులం
మేము శిష్టకరణాలమి

*- హరిబాబు బలివాడ*
*విశాఖపట్నం*

# ముఖాముఖీ

## సమాజ సేవలలో ఒక స్కౌటింగ్ ఆభరణం

*నలుగురు భారత రాష్ట్రపతుల నుండి అవార్డులు అందుకున్న మా సంఘం యొక్క ముత్యంను లేఖా కలుసోకోగల్గింది. అది ఎవరు అని మీరు ఆశ్చర్యపోతున్నారా? ఐతే మీరు తెలుసుకోవలసిన వ్యక్తి శ్రీ బెహరా రమేష్ పట్నాయక్. అతను భారతీయ రైల్వేలో 39 సంవత్సరాలు సేవలందించి, 2009 లో రాయ్‌పూర్‌లో పర్సనల్ ఆఫీసర్‌గా పదవీ విరమణ పొందారు. మా సంభాషణ ఈ క్రింద విధంగా సాగింది.*

**మీ అవార్డుల గురించి తెలుసుకోవడానికి మేము ఆసక్తిగా ఉన్నాము. దయచేసి మీ జ్ఞాపకాలను మాతో పంచుకోండి.**

భారత రాష్ట్రపతి నుండి అత్యంత ప్రతిష్టాత్మకమైన మరియు గౌరవనీయమైన అవార్డులను 4 సార్లు సత్కరించారు మరియు ప్రదానం చేశారు. "ప్రెసిడెంట్స్ స్కౌట్" 1967 లో డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, "సిల్వర్ స్టార్" 2001 లో శ్రీ. నారాయణన్, "బార్ టు సిల్వర్ స్టార్" 2007 లో స్వర్గీయ అబ్దుల్ కలాం మరియు దేశం యొక్క అత్యున్నత స్కౌట్ పతకం "సిల్వర్ ఎలిఫాంట్" 2015 లో హెచ్ఇ శ్రీ. ప్రణబ్ ముఖర్జీ ద్వారా అందుకున్నాను.

వరల్డ్ స్కౌట్ బ్యూరో, స్విట్జర్లాండ్ థాయిలాండ్‌లోని వరల్డ్ జాంబోరీలోని అంతర్జాతీయ ప్రెస్ సెంటర్‌కి హెడ్డుగా వ్యవహరించినందుకు మరియు నా సృజనాత్మక రచనలకు, వివిధ దేశాధినేతలు, రాజులు, క్రౌన్ ప్రిన్సెస్

ప్రశంసిస్తూ 2003 లో "ఆర్డర్ ఆఫ్ ది బైలిన్ - రైటర్ ఎక్స్‌ట్రార్డినర్" అనే బిరుదును ప్రదానం చేసింది.

నేను భూటాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, థాయ్‌ల్యాండ్ దేశాల అధిపతుల నుండి రాష్ట్ర గౌరవాలను కూడా అందుకున్నాను.

**మీ జీవిత ప్రయాణంలో మీరు ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి?**

విలువలు మరియు సుగుణాలతో చేసే ప్రయాణం అంత సులభం కాదు. కొన్ని విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాలి, చాలా సార్లు తీవ్రంగా నిరుత్సాహపడడం జరుగుతుంది. కానీ ఒకసారి మీరు వాటిని జయించిన తరువాత, జీవితంలో మీ విధి మీరు నిర్వర్తించారని మీకు పూర్తి సంతృప్తి ఉంటుంది. నేను వెనక్కి తిరిగి చూసినప్పుడు, నేను నా లక్ష్యాలను చేరుకున్నాను, కానీ వాటిని పూర్తిగా సాధించడానికి ఇంకా ముందుకు సాగాలి.

**మీ విజయం వెనుక ఎవరున్నారు?**

నా ప్రియమైన భార్య లేట్ బి. లీలా మరియు నా ఇద్దరు అందమైన పిల్లలు.

**మీరు సందర్శించిన దేశాలు ఏమిటి?**

నేను ఆఫ్ఘనిస్తాన్, భూటాన్, ఇండోనేషియా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్ మొదలైన వాటికి వెళ్లాను.

**మన సంఘానికి మీ సేవల గురించి మాకు చెప్పండి.**

1981 లో, భిలాయ్, దుర్గ్ మరియు రాయ్‌పూర్‌లో నివసిస్తున్న శిష్టకరణం కుటుంబాలు సమాజ బంధాన్ని బలోపేతం చేయడానికి ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చాము. మధ్యప్రదేశ్ నుండి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం విడిపోయిన తరువాత, CGSKA, ఒక రాష్ట్ర సంస్థ ఏర్పడి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వివిధ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ వెలుపల నివసిస్తున్న శిష్టకరణాల బంధాన్ని బలోపేతం చేయడంనేను ప్రారంభించాను మరియు ఈ ప్రక్రియలో, ఆల్ ఇండియా ప్రవాస శిష్ట కరణం అసోసియేషన్ స్థాపించబడింది. నేను డాక్టర్ జిఎస్ పట్నాయక్ నుండి బలమైన ప్రోత్సాహం మరియు. ఖరగ్‌పూర్‌కు చెందిన శ్రీ వి. ఉమా మహేశ్వర్ రావు మరియు శ్రీ. హరి మోహన్ పాత్రో యొక్క అద్భుతమైన మద్దతు పొందాను. మన కుటుంబాలలోని అన్ని వయసుల సభ్యులకు సహకారం అందిస్తోంది మరియు సంగీతం, నృత్యం, డ్రాయింగ్, కళ మరియు సంస్కృతి, సైన్స్, క్విజ్ మరియు ఇంటెలిజెన్స్, మరియు సాహిత్యం మరియు కవితలలో వారి స్వాభావిక ప్రతిభను ప్రదర్శించడానికి వేదికను అందిస్తోంది.

**మన కమ్యూనిటీకి మీ సందేశం ఏమిటి?**

మన సమాజం పౌరాణిక మరియు చారిత్రక మూలాల నుండి పొందిన గొప్ప సాంస్కృతిక మరియు సాంప్రదాయ విలువలతో నిండి ఉంది. అందువల్ల, భగవద్గీత మరియు వేద గ్రంథాలలో పేర్కొన్నవిధంగా మనం సత్య (తెలివైన) వంశానికి సరిపోలడం పట్ల మనమందరం గర్వపడాలి.

**"లేఖ" పై మీ విలువైన వ్యాఖ్యలు**

లేఖను బయటకు తీసుకురావడంలో పాల్గొన్న వ్యక్తులు మన దేశం నలుమూలల నుండి వార్తలను సంకలనం చేయడం ద్వారా మరియు దాగి ఉన్న ప్రతిభను హైలైట్ చేయడం ద్వారా ప్రశంసనీయమైన పని చేస్తున్నారు. దయచేసి దానిని కొనసాగించండి. నేను ఆకట్టుకున్నాను మరియు వారి అలసిపోని ఉద్యోగానికి ధన్యవాదాలు.



**శ్రీ బెహరా రమేష్ పట్నాయక్**

| | |
|---|---|
| తండ్రి | : స్వర్గీయ బెహరా శ్యామ్ సుందర్ పట్నాయక్ |
| తల్లి | : స్వర్గీయ శ్రీమతి. బి. జయరత్నం |
| భార్య | : దివంగత బి. లీలా |
| స్వస్థలం | : విశాఖపట్నం |
| స్థిరపడింది | : రాయపూర్ |
| చదువు | : ఎం ఏ (ఇంగ్లీష్), ఎం ఏ (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్), ఎం. బి .ఏ (హెచ్. ర్) అధునాతన ఆసియా-పసిఫిక్ ప్రాంతీయ నిర్వహణ డిగ్రీ. లీడర్ ట్రైనర్ ... .. అంతర్జాతీయ శిక్షణ కోసం స్కౌట్‌లో పి.జి డిగ్రీ. |

*"డు ఎ గుడ్ టర్న్ డైలీ" (ప్రతిరోజు ఒక మంచి మలుపు) అనేది స్కౌట్స్ & గైడ్స్ నినాదం మరియు మన స్కౌటింగ్ లెజెండ్ మన సమాజంలో మార్పులను తీసుకు రావడానికి హృదయపూర్వకంగా ప్రయత్నిస్తున్నారు. లేఖ తన ప్రయత్నాలన్నింటికీ శుభాకాంక్షలు తెలియజేస్తుంది.*

*ఇంటర్వ్యూ చేసినవారు: శ్రీమతి వందన అదివిష్ణు.*

*సంకలనం: శ్రీ మంత్రి నర్సింహారావు,*

*శ్రీ జేవీ చంద్రబాబు.*







*శ్రీ ప్రణబ్ ముఖర్జీ, డాక్టర్ ఎపిజె కలాం, మరియు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ లతో*

# బహిరంగ వేదిక

## మన కులం - నా ఆలోచనలు



శిష్ట కరణ బంధువులు యావన్మందికి హృదయ పూర్వక నమస్కారములు..

ఈ వ్యాసం ఏ ఒక్కరిని ఉద్దేశించి మాత్రం కాదు, ఇందులో భావాన్ని మాత్రం ఎవరికైతే అన్వఇంపబడుతోందో వారిలో మార్పు రావాలి... కనీసం ఏ కొద్దిమంది అయినా మారతారనే నా ఆకాంక్ష...... కులం బాగుపడాలనే గంపెడాశ.......

మన కులము శిష్ట కరణం (శిష్ట అంటే దుష్ట అనే పదానికి పూర్తి వ్యతిరేకం), మన కుటుంబం శిష్ట కరణ కుటుంబం. మన కులం, మన ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు ఎన్నో కులాలకు ఆదర్శం, ఆచరణీయం. వాళ్ళెవరూ బయటకు చెప్పినా, చెప్పక పోయినా మనల్ని ఫాలో అవుతుంటారు

చాలా కులాల్లో చూస్తుంటాం కొద్దిగా పద ప్రయోగాలతో మాస్ గా కనిపించినా ఎదుటి వారితో బంధుత్వం కలుపుకుంటూ మాట్లాడతారు,. ఇది ఎంతో ప్రేమ ఆప్యాయతలను కలిగింప చేస్తుంది,. ఇది మన కులం లో చాలా తక్కువ (బహుశా మనం కొద్దిగా తెల్లమీరిన మనుషులం అనే భావజాలం మనసులో వుండి అనుకుంటాను). వరస తెలియకపోయినా, వయసు తెలియక పోయినా, కుల గోత్రాలు తెలియక పోయినా ఎదురుగా వున్న కులపు వారిని ఆప్యాయంగా అన్నయ్య, తమ్ముడు, బాబాయ్, బావా, తాత గారు, చెల్లమ్మ, అక్క, పిన్నీ, అత్తా, మామ్మ గారు ఇలా మీకు ఎలా నచ్చితే అలా పిలుచుకొంటే ఎంతో ఆప్యాయంగా వుంటుంది.

మన కులం లో కూడా కుల సభ్యుల మధ్య ఒకరంటే ఒకరికి పడదు, బయటపడరు. నర్మగర్భంగా మాట్లాడుతుంటారు, ఎత్తుకు పైఎత్తు వేస్తారు, ఎదుటివారి మాటలకు సెట్టైర్లు వేస్తారు, ఎదుటివారిని తగ్గించి పక్కవాళ్లతో చెబుతుంటారు, కులం వాడికి సహాయం చేస్తే వాడెక్కడ బాగుపడిపోతాడో అన్న ఆలోచన. ఇక్కడ మరో విషయం ఏమిటంటే ఒకవేళ ఎవరైనా ఒక పనికి సహాయ సహకారాలందించినా వారికి కృతజ్ఞతలు కూడా చెప్పని వారు, వాడేమీ చేయలేదు అని బయట వారికి చెప్పే వారు కూడా వున్నారు. ఇలాంటి జాడ్యం విడిచి పెట్టిన నాడు మనం తప్పక అభివృద్ధి చెందుతాం.

సరియైన అవగాహన లేక కుటుంబ కలహాలు చాలా ఎక్కువగా పెరిగిపోతున్నాయి, కోడళ్ళను హింసించే అత్త మామలు, అత్తా మామలను భయపెట్టి హింసించే కోడళ్ళు వున్నారు, ఏ ఆర్ధిక పరిస్తులలో వున్నప్పుడు వారి తల్లి దండ్రులు ఆ సంబంధాన్ని తెచ్చి చేశారో మరచిపోయి అత్తవారిని నూనె లేని పెనంలో వేసి వేపేస్తున్న నారీ మనులున్నారు.....

కొడుకులను ఉద్యోగాల పేరుతో పంపి కోడళ్ళను తిప్పుతున్న అత్తలు వున్నారు, కట్టుకున్నదాన్ని కాపురానికి తీసుకొని వెళ్ళాలి అని ఇంగిత జ్ఞానం లేనివారున్నారు. పిల్లలకు ఆస్తులు పంచక వారి అవసరాలు తీర్చుకొనేందుకు వీలు లేకుండా చేసే వారున్నారు. వేరే కాపురం పెట్టుకొని ఉంటామంటే ఉమ్మడి కుటుంబం లోనే ఉండాలి అని శాసించే వారు వున్నారు. ఇలా చాలా ఇండ్లలో ఎన్నో సమస్యలతో కుల బంధువులెందరో శతమతమవుతున్నారు. వీటన్నిటికీ ప్రధానమైన కారణ భూతం ప్రధానంగా ఆర్ధిక పరిస్థితులే, నెలవారీ లక్షల కొద్ది ఆర్జిస్తూ కూడా, తల్లి దండ్రులకు నెలకు వెయ్యి, రెండు వేలు ఇస్తున్న వారున్నారు. లక్షలు సంపాదిస్తున్న మీరు, ఎటువంటి ఆదాయం లేని తల్లిదండ్రులకు కనీసం పదివేలరూపాయలు ఇవ్వలేరా. (వేరే మతం లో వారు ఆర్జించిన నెలవారి సొమ్ము లో వారి గురువుకి నెల నెల 20% దానం చేయాలి, అంటే తన ఆర్జనలో 1/5 వాటా ఇవ్వాలి, ఇస్తున్నారు కూడా).

కులం కోసం, కుల ప్రజల అభ్యున్నతి కోసం కుల పెద్దలు, మేధావులు, న్యాయవాదులు, రాజకీయ ప్రముఖులు, న్యాయ విశ్లేషకులు, విద్యా వ్యాపారం వేత్తలు, వైద్య రంగంలో వున్న వారు ముందుకు వచ్చి కులాన్ని, కులంలో వున్న వారిని ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

ఎందరో బహుముఖ ప్రజ్ఞ మరియు నిష్ణాతులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మేధావులు, న్యాయవాదులు, రెవిన్యూ, పోలీసు డిపార్ట్మెంట్ వారు మీకు గనక కులాభిమానం ఉంటే మీ యొక్క నైపుణ్యాన్ని కుల ప్రజలకు నేర్పించి కులానికి ఉపకారం చేయండి. మీరు న్యాయాన్ని జయింప జేసి పరిష్కరించిన విషయాన్ని మీరు ఆరోజుతో మరచిపోతారేమో గాని, లబ్ది పొందిన వారు మాత్రం జీవితాంతం మిమ్మల్ని గుర్తుంచుకుంటారు.

మీకు ఉన్నంత లో సరిపడ్డ ఆదాయం లేదా అంతకు మించి (ఇది మనస్సు సంతృప్తి వున్నవారికే తెలుస్తుంది) / ఆస్తి ఉంటే ఎవరికైనా దాన ధర్మాలు చేయాలనిపిస్తే నేరుగా వారికే చేయండి, పత్రికలో వస్తాదనో, వాట్సాప్ గ్రూపులలో పెడతారనో మధ్య వర్తులకు అసలు ఇవ్వకండి, లబ్ది పొందే వారికే మీ అంతట మీరు స్వయంగా ఇస్తే చాలా మంచిది, ఉదాహరణకు ఒక పేదరికం లో వున్న వారికి ఒక వ్యక్తి వద్ద టైలరింగ్ గాని, కంప్యూటర్ వర్క్ గాని నేర్చువడానికి ఒక్కసారి ఫీజు మీరు కట్టండి మీరు చేసిన మేలు జీవితాంతం మరచిపోరు. ఒకరికి ఈ విధంగా సహాయ పడ్డాము అనే మానసిక సంతృప్తి కూడా ఉంటుంది.

*వాండ్రంగి సీతా రామ నాగేంద్ర ప్రసాద్*
*అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్*
*ఐతం (టెక్కలి), సంతవురిటి*
*9494001194*

## పెద్దల ఆశీర్వాద శక్తి



ఒకసారి ఒక గురువు శిష్యుడితో కలిసి అడవి గుండా వెళుతున్నారు. ఒక చోట గురువుగారు "తథాస్తు" అని పలికారు. శిష్యుడు ఆశ్చర్యపడి, గురువును "తథాస్తు" అని మీరు ఏమి మరియు ఎవరికి చెప్పున్నారు అని అడిగాడు. గురువుగారు చిరునవ్వు నవ్వి, ఈ రావిచెట్టుకు దీవేస్తున్న అని బదులిచ్చారు. రావిచెట్టు ఏమి అడిగిందని మీరు దీవించారు అని శిష్యుడు వెటకారంగా అడిగాడు. దానికి గురువుగారు ఈ విధంగా సమాధానం చెప్పారు "రావిచెట్టుకి మహారాజుల కొంతకాలం పరిపాలన చేయాలని ఉందట". ఆ కోరిక నెరవేరాలని తథాస్తు అని దీవించాను. చెట్టు ఏమిటి రాజ్యపాలన ఏమిటి అనుకొంటూ శిష్యుడు లోలోపల నవ్వుకున్నాడు.

ఒకరోజు పెద్ద గాలి వాన వచ్చి, ఆ రావిచెట్టు పడిపోయింది. చాలామంది రావిచెట్టును పవిత్రమైన చెట్టుగా పూజిస్తారు. అదే సమయంలో 14 ఏళ్లపాటు అజ్ఞాతవాసంలో ఉన్న అయోధ్య రాజు శ్రీరాముడికి పాదరక్షల అవసరం ఏర్పడింది. ప్రజలు ఆ రావిచెట్టు నుండి ఒక జత పాదరక్షలు తయారు చేశారు. కొన్ని రోజుల అడవిలో ప్రయాణించిన తర్వాత, భరతుడు శ్రీరాముని తిరిగి వచ్చి సింహాసనాన్ని అధిష్ఠించమని వేడుకున్నాడు. రాముడు అభ్యర్ధనను తిరస్కరించినప్పుడు, భరత్ రాముని పాదరక్షల కోసం వేడుకున్నాడు. భరతుడు రాముని పాదరక్షలకు సింహాసనాన్ని ఇచ్చి 14 సంవత్సరాలు అయోధ్యను పాలించాడు. పెద్దల దీవెనలకు ఉండే శక్తి అలాంటిది.

*మంత్రి నరసింహా రావు*

# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణ హెల్పింగ్ హేండ్స్ వారి 6 వ కార్యక్రమం

పేద విద్యార్ధికి ఆర్ధిక సహాయం చేసిన శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్

విశాఖజిల్లా తగరపువలస వాస్తవ్యులు పక్కి త్రినాథ రావు కుమారుడు పక్కి ఆశీష్, విజయనగరం లో గవర్నమెంట్ కళాశాలలో డైట్ చదువుతున్నాడు. వేణుగోపాలపురం లో ప్రైవేట్ హాస్టల్లో ఉంటున్న పక్కి ఆశీష్ కు హాస్టల్ ఫీజ్ కట్టడానికి కరోనా ఆర్ధిక సంక్షోభం వల్ల ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ వాట్స్ అప్ గ్రూప్ వారు వారి గ్రూప్ సభ్యుల సహాయం తో 16 వేల రూపాయలను హాస్టల్ ఫీజ్ నిమిత్తం ఫండ్ ని కలెక్ట్ చేసి విజయనగరం లో ఆర్టీసీ కాంప్లెక్స్ నందు నిన్న ఆదివారం సాయంత్రం గ్రూప్ సభ్యుల సమక్షంలో విద్యార్ధి తండ్రి శ్రీ పక్కి త్రినాధరావు గారికి అందజేశారు.ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు గ్రూప్ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి గ్రూప్ ని నిర్వహిస్తున్నందుకు గ్రూప్ అడ్మిన్స్ శ్రీ పక్కి ఉమా మహేశ్వరరావుకు మరియు శ్రీమతి సంజుక్త పట్నాయక్ కు మరియు సహాయం చేసిన దాతల కు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలోసర్వశ్రీ పక్కి ఉమా మహేశ్వరరావు, జీ ఎల్ వీ రమణ మూర్తి, జీ వీ ఆర్ మూర్తి , రేగ అనిల్ , త్యాడ ప్రసాద్, జోగా రావు , పట్నాయకుని శ్రీరామ్మూర్తి , బెహరా కేశవ రావు , రుత్తల రమేష్, బెహరా విజయ , లక్ష్మీ బలివాడ, పక్కి త్రినాథ రావు, పక్కి ఆశీష్ , పక్కి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

*- జె .వి చంద్రబాబు*



## ఉచిత నోటుబుక్స్ వితరణ

30-9-2021 కృష్ణాజిల్లా శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ గారి ఆధ్వర్యంలో శిష్టకరణం విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందజేయడం జరిగింది. విజయవాడ లోని పట్నాయక్ టవర్స్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం ప్రధమ ఉపాధ్యక్షులు మరియు కృష్ణాజిల్లా శిష్టకరణసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ కూడా పాల్గొన్నారు.

ప్రతి సంవత్సరం శిష్టకరణం విద్యార్థులకు నోట్ బుక్స్ ఉచితంగా అందజేస్తున్నట్టే ఈ సంవత్సరం కూడా ముగ్గురు విద్యార్థులకు శ్రీ గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ గారి సౌజన్యంతో అందజేయడం జరిగినది. జిల్లాసంఘం వారిద్వారా ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు శిష్టకరణాలకోసం చేయాలని కోరుకుంటున్నాము..వారికి అభినందనలు తెలియజేస్తున్నాము.



## డా. సురేష్ బాబు ఉచిత వైద్య శిబిరం

ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం సందర్భంగా దిపిఎంపి. అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ, జీవీఎంసీ, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిరాశ్రయుల వసతి గృహం పెద్ద వాల్తేరు దళవాయి వారి వీధిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ కన్వీనర్, ప్రజా వైద్యులు డాక్టరు కుప్పిలి సురేష్ బాబు నిరాశ్రయులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ కరోనా జాగ్రత్తలు అందరూ కచ్చితంగా పాటించాలని, మాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించాలన్నారు. వ్యక్తిగత పరిసరాల పరి శుభ్రత అత్యవసరమని, తద్వారా సార్వజనిక ఆరోగ్యానికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిపి పోలీస్ స్టేషన్ ఎస్ఐ భాస్కరరావు, 17 వ వార్డు కార్పొరేటర్ నాగరాజు, వైద్య శిబిరంలో నిరాశ్రయల గృహం ఇన్చార్జి మురళీ, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




## పి.ఎం. సహాయనిధి - మెడికల్ రేయింబర్స్మెంట్

చీపురుపల్లి ఈ రోజు విజయనగరం పార్లమెంట్ సభ్యులుశ్రీ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) గారి నివాసంలో విజయనగరం పట్టణం చెందిన త్యాడ వెంకటసాయి తనీష్ S/o ప్రసాద్ వయస్సు11 సంవత్సరాలు అబ్బాయి కిడ్నీ ట్రాన్స్ఫర్మేషన్ అయిన్నందున మెడికల్ రీయింబర్స్మెంట్ ద్వార గౌరవ ప్రధానమంత్రి సహాయ నిధి (పీఎం రిలీఫ్ ఫండ్) నుండి 3,00,000 లక్షలు మంజూరైన చెక్కును త్యాడ వెంకట సాయి తనీష్ తండ్రి ప్రసాద్, తాతయ్య గారికి అందించిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ బెల్లాన చంద్ర శేఖర్ (పెదబాబు) గారు ఈ కార్యక్రమం లో ప్రభాత్ కుమార్, రఘుపాత్రుని శ్రీను (నెట్ శ్రీను) ఉన్నారు



# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణ దాతలు - కొన్ని మార్గదర్శకాలు

పసిపాపలు పాలు తాగేటపుడు పాలసీసాలోని పాలుకనపడకుండా గుడ్డతో చుట్టి ఉంచుతారెందుకు? అలాగే పిల్లలు అన్నంతినేటపుడు ఎవరూ చూడకుండా తినిపించి తిన్నాక తరవాత దిష్టితీస్తారెందుకు? ఇంటిలో భోజనాలు చేసేటపుడు పరాయివారికంటబడకుండా (హోటేళ్ళలో అయితే తప్పదుమరి..రకరకాల మనుషుల మధ్యలోనే తినాలి) భార్యగానీ,తల్లిగానీ దగ్గరుండి వడ్డించి కుటుంబసభ్యులందరూ కడుపార తినేటట్టుచూస్తుంది..

ఎందుకు? మానవులలో ఉండే అతి సహజగుణం అసూయ..ఆ అసూయవలన దిష్టి తగులుతుందనే భావంతోనే ఇలా చేయడంజరుగుతుంది.

సరిగా ఇలాంటి కారణంగురించే మన శిష్టకరణాలలో పేదలకు, నిరుపేదలకు, కటికపేదలకు, అనాథలకు మన శిష్టకరణాల మానవతావాదులు,దాతలు ముందుకొచ్చి సహాయం చేసేటపుడు వారు చేసిన సహాయంగురించి పదిమందికీ చెప్పడంగానీ , అది దాత యొక్క గొప్పదనంగా ఫీలవడంగానీ దయచేసి చేయకూడదు. అది నలుగురికీ తెలిస్తే స్ఫూర్తిదాయకంగా ఉండి ఇంకా ఎక్కువమంది సాయపడతారని దాతల ఉద్దేశం కావచ్చును.కానీ మనవారిలో (ముఖ్యంగా కొంతమంది ధనవంతులలో ) అసూయ ఉండి భరించలేరు. వారివలన ఇటు దాతలకు, అటు గ్రహీతలకు నష్టం వాటిల్లే ప్రమాదముంటుంది. దానితో ముందుకొచ్చే దాతలుకూడా సాయంచేయడానికి ముందుకురారు. ఇది గమనించి శిష్టకరణాలకు సేవచేసే గుణమున్న శిష్టకరణదాతలు ఈ క్రింది విషయాలు పాటించండి.

1) మీరు చేసే దానం గుప్తంగా ఉంచండి

2) మీరిచ్చే దానం డైరక్టుగా ఆ పేద శిష్టకరణ వ్యక్తులకే అందేట్టు చూడండి

3) ఎవరైనా మానవతాదృక్పథంతో మధ్యవర్తిగా ఉన్నట్టయితే వారిపై (నమ్మకముంటే) నమ్మకముతోవారికే అంద జేయవచ్చును.

4) మీరిచ్చే దానం గురించి ఫోటోలుగాని.. డబ్బులుపంపే వివరాలుగాని గ్రూపుల్లో పెట్టకండి. ఇది అసూయకు కారణమవుతుంది.

5) ఒకవేళ దాతల పేర్లు తెలిపాలనుకుంటే.. పేర్లు మాత్రంరాయండి.. వారిచ్చిన డబ్బు ఎంతఅనేది ఎక్కడా తెలపకండి.

6) ముఖ్యంగా గమనించండి. మీరిచ్చే దానంగాని.. విరాళంగానీ మీకు బాగా ఇష్టమైతేనే ఇవ్వవచ్చును. బాగా నమ్మకమైతేనే ఇవ్వవచ్చును.ఏ మాత్రం అనుమానం ఉన్నా ఇవ్వకండి. మీపైబలవంతం ఏమీ లేదన్నది గుర్తుపెట్టుకోండి.

ఎవరేమన్నా.. ఎవరెన్నన్నా.. ఎవరెందుకన్నా.. ఎవరు వద్దనిచెప్పినా.. ఎవరెలాఅన్నా. దాతలు వారి దానగుణాన్ని.. సహాయపడే గుణాన్ని ఎట్టిపరిస్థితులలోనూ విడనాడకండి. మీ దానాలను కొనసాగించండి. దాతలందరికీ నా కృతజ్ఞతలు.

*- సదాశివుని లక్ష్మణరావు*

## హోమియో డాక్టర్స్ కు ఉచిత శిక్షణ

4-10-2021 నుండి నిర్దిష్ట వాట్సాప్ గ్రూపుల ద్వారా హోమియోపతి వైద్యులకు ఉచిత మెటీరియా మెడికా ఆన్‌లైన్ ట్యూషన్ తరగతులు నిర్వహించి, ఈ తరగతుల ద్వారా లబ్ధిపొందుతున్న హోమియోపతి వైద్యుల నుండి ప్రశంసలు పొందినందుకు విశాఖపట్నానికి చెందిన డాక్టర్ మాధురి బలివాడను అభినందిద్దాం.



## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :
**Ge.kravi@gmail.com**
**లేదా 9652233372.**

**దయచేసి దీని గురుంచి అందరకి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.**

## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS
*Enriching lives......*

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## బీసీ సమావేశంలో మన నాయకులు

**20/10/2021** హుజూరబాద్ (కరీంనగర్) లో తెలంగాణ లో గల 60 బీసీ కుల సంఘాలసమఘాల సమిక్షంలో B C జాతీయ అద్యక్షులు శ్రీ ఆర్. కృష్ణయ్య గారికి , శ్రీ వకులాభరణం కృష్ణ మోహన్ గారికి శిష్ట కరణం సంక్షేమ సంఘం హైదరాబాద్ అద్యక్షులు శ్రీ కృష్ణా రావు, శిష్ట కరణం,ప్రధాన కార్యదర్శి శ్రీ బర్లీ విజయ కుమార్, లీగల్ కార్యదర్శి తిరుపతి రావు గారు సమీక్షం లో ఘనంగా సత్కరిస్తున్న మన సమాజ నాయకులు ఘనంగా సత్కరించారు.





## పుస్తక విడుదల కార్యక్రమానికి శిష్టకరణాల హాజరు

శ్రీ ఉదయ్ సహాయ్ మరియు ప్రొఫెసర్ పూనమ్ బాలా రాసిన "కాయస్త్, యాన్ ఎన్ సైక్లోపీడియా ఆఫ్ అన్ టోల్డ్ స్టోరీస్"లో శతాబ్దాలుగా కాయస్త సమాజం, తెలంగాణ మరియు ఎపితో సహా 21 భారతీయ రాష్ట్రాలకు, వలస పోవడాన్ని ప్రస్తావించడం జరిగింది. శ్రీ చిత్రగుప్తుని వారసులుగా గుర్తించబడిన కాయస్థ సమాజం, 2 తెలుగు రాష్ట్రాల్లో శిష్టకరణాలు మరియు కరణాలుగా పిలువబడతారన్నది ఒక నమ్మకం.

అందుకే, ఈ పుస్తకం నగర విడుదల కోసం జరిగిన కార్యక్రమంలో మన సమాజసభ్యులు మంచి సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ డివి కృష్ణారావు, శ్రీ బర్లీ విజయకుమార్ మరియు శ్రీమతి అరసాడ లక్ష్మి గార్ల నేతృత్వంలోని శిష్టకరణ సంక్షేమ సంఘం సభ్యులు, అలాగే శిష్టకరణం ఐక్యవేదిక తరపున శ్రీ నరేష్ దషిమత్రి, శ్రీ నరసింహారావు మంత్రి, శ్రీ చంద్రబాబు జన్నుమహంతి, శ్రీ రవి కరకవలస, శ్రీ సురేష్ దబ్బిరు, శ్రీ చేతన్ కుమార్ మరియు శ్రీ నరహరినాథ్ శేఖరంత్రి గార్లు ఈ కార్యక్రమానికి విచ్చేసారు.

ఈ కార్యక్రమంలో స్వాగత ప్రసంగం శ్రీ డివి కృష్ణారావు గారు చేయడం, ధన్యవాద ప్రసంగం శ్రీ కొట్టకి సందీప్ గారు చేయడం గమనార్హం.











## వన భోజనాలకి తొలి పిలుపు



తెలంగాణ పరిసర ప్రాంతాలలో ఉన్న శిష్టకరణం కుల బంధువులందరికీ నమస్కారం.

హైదరాబాద్ శిష్టకరణం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మన శిష్టకరణం బంధువులందరి సమక్షంలో కార్తీకవన భోజన కార్యక్రమం హైదరాబాద్ లో నిర్వహించబడును.

**తేదీ: 21-11-2021 ఆదివారం**

**ఉదయం 9 గంటల నుండి**

ముఖ్యంగా కొవిడ్ 19 కారణంగా గత రెండు సంవత్సరాల నుండి వనభోజన మరియు ఇతర కార్యక్రమాలకు మనమందరం దూరమై నందులకు గాను ఈసారి కొవిడ్ మరియు ప్రభుత్వ నియమ నిబంధనలతో అనుమతి పొంది హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఈ వన భోజన కార్యక్రమం ఏర్పాటు చేయుటకు సన్నాహాలు జరుగుతున్నందున మన బంధువులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని మనవి.

ఇదే కాక గత కొంత కాలంగా, నిలిపి వేయబడిన (COVID 19 కారణంగా) మన ABSIV 2020 “సావనీరు” కూడా ప్రభుత్వ పెద్దలు చేతులు మీదిగా విడుదల చేయబడును. కనుక బంధువులందరూ అట్టి సమయానికి తమ తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకుని అత్యధిక సంఖ్యలో ఆ రోజు పాల్గొని, జయప్రదం చేయగలరని మనవి చేయుచున్నాను.

*ధన్యవాదములతో*

*కృష్ణారావు శిష్టకరణం*

*శిష్టకరణం సంక్షేమ సంఘం హైదరాబాద్*

మన వనభోజనం కార్యక్రమంలో ... అత్యధిక సంఖ్యలో పాల్గొందాం ... శిష్టకరణ ప్రభంజనాన్ని సృష్టిద్దాం ... జై కరణం ... జై జై శిష్టకరణం ...

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## జెడ్.పి ఛైర్మెన్ కు శిష్టకరణాల అభినందనలు

విజయనగరం లో జిల్లా పరిషత్ చైర్మన్ గా మజ్జి శ్రీనివాసరావు గారు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విజయనగరం జిల్లా శిష్ట కరణ సంఘము ప్రధానకార్యదర్శి ఎం. పీ. గౌరిశ్వరరావు ఆద్వర్యంలో అభినందనలు తెలియ చేయడం జరిగింది. శాలువ, మెమెంటో,పూల మాలతో సత్కరించడం జరిగింది. సత్కారం అనంతరం ఎం. పీ. గౌరిశ్వరరావు మాట్లాడుతు మా శిష్ట కరణలు వైఎస్సార్ పార్టీ కి ఋణపడి ఉంటాము అని అన్నారు. గరివిడి సంఘము గౌరవ అధ్యక్షులు శ్రీ బెహరా రామలింగేశ్వరరావు (రమేష్) మాట్లాడుతు మా కులంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుక బడిన కుటుంబాలకు సంక్షేమ పథకాలను వర్తించేలా చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో విజయనగరం టౌన్ శిష్ట కరణ సంఘము అధ్యక్షడు సీ. హచ్. త్రినాథ ప్రసాద్ , విజయనగరం టౌన్ శిష్ట కరణ సంఘము ప్రధానకార్యదర్శి త్యాడ ప్రసాద్ ఉపాధ్యక్షుడు ఏ. టీ.వరప్రసాద్, గరివిడి సంఘము నాయకులు వాండ్రాంగి వెంకటేష్, కొట్టు రామక్రిష్ణ , పక్కి వరప్రసాద్ లు పాల్గోన్నారు.



## ప్రేమసాయి వృద్ధాశ్రమం సేవలు, సమావేశం

శ్రీకాకుళంజిల్లా హిరమండలం స్థానిక ప్రేమ సాయి వృద్ధాశ్రమం ప్రజల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి సాధించవచ్చునని శనివారం 9-10-2021 నాడు జరిగిన ఆశ్రమం కమిటీ సభ్యుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఉపాధ్యక్షులు మన శిష్టకరణప్రముఖులు శ్రీ రఘుపాత్రుని లక్ష్మణరావు గారు అన్నారు. రానున్న రోజుల్లో ఆశ్రమంలో 27 మంది వరకూ ఆశ్రమవాసులు చేర్చుకున్నట్లు ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఆశ్రమం జిల్లా ఇంచార్జ్ శ్రీ కె ప్రహ్లాద రావు, ఆశ్రమ అధ్యక్ష ,గౌరవ అధ్యక్షులు శ్రీ ఏ అబ్బాయి,శ్రీ ఏ వి సురేష్ సమన్వయకర్త శ్రీ ఎస్ సాయి బాబా తో పాటు మిగతా కార్యవర్గ సభ్యులందరూ ఈ సమావేశానికి హాజరయ్యారు.



## ఎంపీ గారికి వినతిపత్రం సమర్పణ

4-10-2021 నాడు గౌరవ యం పీ శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు మచిలీపట్నం విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శిష్టకరణాలను ఓబిసిలో చేర్పించవలసినదిగా కోరుతూ వినతిపత్రం అందజేసిన మన శిష్టకరణం నాయకులు శ్రీ అక్కుమహంతి రాజాగారు, శ్రీ వీణం శ్రీనివాస్ గారు వారి బృందం. దానికి గౌ. యం పీ గారు సానుకూలంగా స్పందించారు. వీరికి మా అభినందనలు.



## ఇడబ్ల్యూఎస్ కొరకు శ్రీ తల్లోజు గారికి వినతి

5-10-2021న అధికారిక పర్యటనలో విశాఖపట్నం వచ్చిన గౌరవ నీయ ఎన్ సిబిసి సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారిని కలిసి, ఒబిసి హోదా ఇచ్చే వరకు రాష్ట్ర అధికారులు శిష్టకరణాలకు ఇడబ్ల్యుఎస్ సర్టిఫికేట్ల జారీని సజావుగా జరగాలని, మరియు ఇబిసి నేస్తమ్ స్కీం కింద మన అర్హులైన పేద శిష్టకరణాలకు కవర్ చేయాలనీ విజ్ఞాపన పత్రాన్ని అందించినందుకు మన శిష్టకరణం నాయకులు, ఒబిసి సాధనసమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీ మురహరిరావ్ సింహగిరి పట్నాయక్ గారి కృషిని అభినందిద్దాం.

క్రమం తప్పకుండా సంబంధిత నాయకులను కలవడం మరియు మన ఒబిసి డిమాండ్ కు ప్రాతినిధ్యం వహించి ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవడంలో శ్రీ సింహగిరి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

కేంద్ర సంస్థలు మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుండి ఈడబ్ల్యుఎస్ సర్టిఫికేట్లను పొందడంలో మన శిష్టకరణాలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శ్రీ సింహగిరి పట్నాయక్ గారు తన సమావేశంలో ప్రస్తుతించారు, దీనికి ఆయనకు అనుకూలమైన స్పందన లభించింది.



## తండ్రి గారి జ్ఞాపకార్థం

అమరావతి నగర్ పార్క్ గాజువాక లో వాకర్స్ సౌకర్యార్థం శ్రీ బలివాడ సత్యారావు గారు ,వారి తండ్రిగారు కీ.శే శ్రీ కూర్మనాయకులు జ్ఞాపకార్థం బెంచ్ బహుకరించటం జరిగింది.




## విశాఖ సంఘం కార్యవర్గ సమావేశం

విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం కార్యవర్గం సమావేశం ప్రధాన కార్యదర్శి బలివాడ హరిబాబు గారు నివాసంలో 10.10.2021 జరిగింది. సమావేశం ముఖ్య ఉద్దేశం 26.9.2021 నాడు జరిగే అఖిలభారత వివాహ పరిచయ వేదిక రివ్యూ, బ్యాలెన్స్షీట్ కోశాధికారి పక్కి సురేష్ గారి నివేదిక. కార్యవర్గం పదవీకాలం పూర్తయిన సందర్భంగా కొత్త కార్యవర్గం ఎన్నిక కాకుండా ఇదే కార్యవర్గాన్ని సభ్యుల ఆమోదంతో ఇంకో ఏడాది పాటు హర్షధ్వానాలతో పొడిగింపు, కీశే ఎస్ వి రమణయ్య గారు మరణంతో మా అడ్వయిజరి కమిటీలో ఉన్నశ్రీ సదాశివుని బాబురావు గారిని గౌరవ అధ్యక్షులుగా, మరియు ఈ సంఘం లో పనిచేయుటకు ముందుకొచ్చినా గౌరవ సభ్యులు శ్రీ పిటీవీ పట్నాయక్, దామోదర్ ని కార్యవర్గ సభ్యుల ఆమోదంతో కార్యవర్గంలో తీసుకోవడం జరిగింది. వీరు ముగ్గురికి "లేఖ" తరఫున అభినందనలు .


ఈ సమావేశంలో కార్తీక వనభోజనాలకు సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకునేవారికి ఏర్పాట్లు, సంగీతం సాహిత్యాలలో ప్రతిభగల వారికి ఈ వనభోజనాలలో ప్రతిభ చూపించే విధంగా అవకాశం, పిల్లల కోలాటం, ముందు రోజు ఎవరైనా వస్తే బస ఏర్పాట్లు పై ఒక సమన్వయ సమాలోచనలు, తదుపరి సమావేశంలో కార్తీక వన భోజనసమన్వయ కమిటీ ప్రకటించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలియజేసారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## నవంబర్ 7న యువత వార్షికోత్సవం




## ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులకు సత్కారం

చీపురుపల్లి మండల శిష్ట కరణ సంక్షేమ సేవా సంఘము ఆధ్వర్యంలో పెద్దలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, నూతనగా చీపురుపల్లి ఎం.పి.పి మరియు జెడ్.పి.టీ.సి ఎన్నికై పదవి భాద్యతలు స్వీకరించిన సందర్భంగా గౌరవ ఎం.పి.పి శ్రీ & శ్రీమతి ఇప్పిలి వెంకటనరసమ్మ, అనంతం గారిని మరియు శ్రీ & శ్రీమతి వలిరెడ్డి శిరీష, శ్రీనివాసనాయుడు గారిని తమ స్వగృహంలకు వెళ్లి పువ్వుల బొకే ఇచ్చి దుశాలువ కప్పి ఫోటోఫ్రేమ్ ఇచ్చిదంపతులకు సత్కారం చేయుడం జరిగింది. ఈ కార్యక్రమం లో మన కుటుంబ సభ్యులు, పెద్దలు సర్వశ్రీ విజయనగరం జిల్లా అధ్యక్షులు రేగులవలస ఆనంద పట్నాయక్, చీపురుపల్లి మండల గౌరవ అధ్యక్షులు కుప్పిలి ఆనంద సాగర్ మాస్టర్, కె.వి. ఎస్ .ఎన్ మూర్తి, సంఘ ప్రధాన కార్యదర్శి ప్రభాత్ కుమార్, ఉపాధ్యక్షులు రఘుపాత్రుని శ్రీను (నెట్ శ్రీను), కుప్పిలి సురేష్, కోశాధికారి కుప్పిలి శ్రీను, జాయింట్ సెక్రటరీ ఉరిటి రమణ {సెల్ రమణ}, వెంకుమహంతి వేణు, ముఖ్య సలహాదారులు సి.హెచ్ కేశవరావు మాస్టర్, సభ్యులు రాఘవ మాస్టర్, హరి మాస్టర్, రఘుపాత్రుని వెంకటరమణ, రఘుపాత్రుని రవి, బలివాడ ప్రసాద్(పిల్లపేట), బలివాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు సమాలోచనా సమావేశం



13-10-2021 దుర్గాష్టమి నాడు మన శిష్టకరణ నాయకులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి, ప్రతి యేడాదీ చక్కని దేశవిదేశాల శిష్టకరణాల వధూవరుల వివాహ పరిచయ వేదికను తమ సీతమ్మధార శిష్టకరణం సంఘం తరఫున ఘనంగా ఎంతో వేడుకగా జరిపించే కార్యశీలి శ్రీ గొడబ గౌరీ ప్రభాకరదాసు గారు మా ఇంటికి విచ్చేసి శిష్టకరణ సంఘాల గురించి.. అవి శిష్టకరణాలకు చేస్తున్న సేవలగురించి.. సీనియర్ నాయకుల గురించి కూలంకషంగా చర్చించడం జరిగింది. శిష్టకరణ సంఘాలకు పూర్వ వైభవం తీసుకొచ్చే ప్రణాళికల గురించి కూడా మా పరిధిలో మేము చర్చించాము.. వాటిని శిష్టకరణ సంఘ పెద్దల దృష్టికి తీసుకు వెళ్ళడానికి నిర్ణయించడం జరిగింది. వారి విలువైన సమయాన్ని వెచ్చించినందుకు శ్రీ ప్రభాకరదాసుగారికి నా ధన్యవాదాలు.

*-సదాశివుని లక్ష్మణరావు*

## చైర్ పర్సన్ గారి పాలకొండ, రాజాం సమావేశం

13-10-2021 న ఎ. పి శిష్ట కరణ సంఘం నాయకత్వము తో కలిసి, పాలకొండ రాజాం ప్రాంతాల్లో సమావేశాల్లో పాల్గొన్న శిష్ట కరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష పట్నాయక్ మరియు హాజరైన డైరెక్టర్లు అందరినీ ఎంతో గొప్పగా రిసీవ్ చేసుకుని, పాలకొండ కోట దుర్గమ్మ తల్లి గుడిలో కి ప్రోటోకాల్ ప్రకారం దర్శనం చేయించి, తదుపరి మన శిష్ట కరణ బంధువులతో సమావేశం నిర్వహించి, ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, ఎంతో గౌరవం గా రాజాం సాగనంపిన పాలకొండ బ్రాంచి నాయకులు అందరికీ పేరు పేరున హృదయ పూర్వక శుభాభినందనలు.

రాజాం శిష్ట కరణ బ్రాంచి బంధువులు అత్యంత అద్భుతంగా సమావేశం ఏర్పాటు చేసి ఎంతో విజయవంతం చేసిన రాజాం బ్రాంచి కార్యవర్గ సభ్యులు అందరికీ అదే ప్రాంతానికి చెందిన రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు యావన్మంది యువత కు అందరికీ పేరు పేరున హృదయ పూర్వక అభినందనలు.

పాలకొండ రాజాం ప్రాంతాల్లో అత్యంత వైభవంగా చైర్మన్ గారి పర్యటన జరగడం ఎంతో శుభ సూచకం. త్వరలో రాష్ట్రంలో గల అన్ని జిల్లాల్లో ముఖ్యమైన అన్ని ప్రాంతాల్లో శిష్ట కరణ రాష్ట్ర సంఘం తో కలిసి మన కార్పోరేషన్ చైర్మన్ గారు పర్యటనలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయిన వెంటనే అన్ని ప్రాంతాల వారికి వారి ఆర్థిక పరిస్థితి ని బట్టి తప్పనిసరిగా ఆదుకుంటామని చైర్మన్ గారు డైరెక్టర్స్ మరియు రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ యస్. యన్. కె. మహంతి గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలిపారు.

రాజాంలో మన శిష్ట కరణ సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయనగరం పార్లమెంటు సభ్యులు శ్రీ బెల్లాన చంద్రశేఖర్ గారు శిష్ట కరణ కులాన్ని ఒ. బి. సి. లో చేర్చటానికి తప్పనిసరిగా సహకరించెదనని హామీ ఇచ్చిరి.



## చిన్ననాటి స్నేహితుల సన్మాన సభ

10-10-2021 నాడు శ్రీకాకుళంజిల్లా నరసనన్నపేటలో ఒక ప్రైవేటు కళ్యాణ మండపంలో 80 ఇయర్స్ బాక్ స్నేహితుల సవ్చ్ఛందసంస్థ ఆధవ్ర్యంలో దక్షిణ భారతహిందీ పర్చారసభ కమిటి కారయ్దర్శి, ఫిజియోథెరపిస్టు డాక్టర్ బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్ గారిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సన్మాన గర్హీత శ్రీనివాస్ పట్నాయక్ మాట్లాడుతూ బీద ,బలహీనవర్గాల అభివృద్ధికి సమాజంలో సవ్చ్ఛంద సంసథ్లు,పర్ముఖులు కృషి చేయాలని కోరారు. పేదలకు తనను అభిమానించి సతకరించిన సవ్చ్ఛంద సంస్థ పర్తినిధులకు కృతజఞ్తలు తెలిపారు.ఈ కారయ్కర్మంలో ఇతర సన్మానగ్రహీతలు నరసన్నపేట ఎంపిపి శ్రీ ఆరంగి మురళీధర్,శ్రీ వేదుల శ్రీనివాసరావు.పొందర కార్పోరేషన్ చైరమ్న్ శ్రీ అపవ్నన్, విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్ ఎస్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ శ్రీ సోమశేఖర్ ,సవ్చ్ఛంద సంస్థ పర్తినిధులు, పర్భుత్వ కారవ్రేషన్ల డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ విజయసాయి రెడ్డి గారితో సమావేశం

13 10 2021 బుధవారం నాడు మధురవాడ ఉజ్వల హాస్పిటల్ దగ్గర సుమారు మూడు కోట్ల వ్యయంతో 120 రకాల వివిధ రంగుల్లో సీతాకోకచిలుకల దిమ్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమం లో...

రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ సిపి పార్టీ ఇంచార్జ్ గౌరవనీయులు. శ్రీ విజయ సాయి రెడ్డి గారిని. మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది

ఈ కార్యక్రమంలో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన అభివృద్ధి శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు, జీవీఎంసీ కమిషనర్ శ్రీమతి సృజన మేడం గారు ,విశాఖపట్నం నగర మేయర్ శ్రీమతి హరి వెంకట కుమారి గారు,6వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి ప్రియాంక గారు, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు జీవీఎంసీ 5వ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీ పోతిన హనుమంతరావు గారు, 7వ వార్డు వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు శ్రీ పోతిన శ్రీనివాసరావు గారు,8వ వార్డు కార్పొరేటర్ శ్రీ అప్పారావు గారు మరియు ఉన్నతఅధికారులు పాల్గొన్నారు.

*-కల్లేపల్లి శంకర రావు ప్రధాన కార్యదర్శి. శిష్టకరణ సేవ సంఘం , ఎండాడ: విశాఖపట్నం*



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## క్షేత్ర స్థాయి లో సమస్యల పరిష్కారానికి కృషి

శిష్టకర్ణాల సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో క్షేత్ర స్థాయిలో 13 జిల్లాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ శిష్టకర్ణాల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనూష తెలిపారు.

రామనగర్‌లో వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ దీనిలోభాగంగా శ్రీకాకుళం జిల్లాలో రాజాం, పాలకొండ పర్యటన చేయడం జరుగుతోందని, అక్కడి శిష్టకరణాల పెద్దలతో సమావేశంలో పాల్గొననున్నట్లు చెప్పారు. ఆ ప్రాంత శిష్టకర్ణాల వర్గ ప్రజలకు అందుతున్న ప్రభుత్వసంక్షేమ పథకాలు, అర్హులకు అందని ఎడల వారికి లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తానన్నారు.

ఇదే మాదిరిగా 13 జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సుస్థిర పరిపాలన పై ప్రజల్లో చైతన్యం కల్పించి, పార్టీని మరింత బలోపేతం చేయనున్నామన్నారు. ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సమావేశంలో శశిధర్ పట్నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్ ఎన్ కె మహంతి, శిష్టకరణాల నేతలు గోపి గంగవరం, శేఖర్ మంత్రి శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, డి. సత్య రావు, ఎం. శ్రీనివాస్, బీవీఎం కృష్ణ, జి.నాగేశ్వరరావు, డి హరినాథ్, బి వి యన్ పాత్రో, చంద్రమౌళి, మానాపురం సురేష్ కుమార్, రామ్మోహన్ రావు,కే రామచంద్ర రావు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రికి డాక్టర్ రాజేష్ వినతి పత్రం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009 తరువాత బీసీ జబితాలో చేర్చిన సొండి, శిష్ట కరణం తదితర వెనుకబడిన కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజేష్ కేంద్ర సోషల్ జస్టిస్ అండ్ ఎంపోర్మెనట్ మంత్రి రాందాస్ అత్వలేను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అంతేకాకుండా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, తద్వారా బీసీలకు అందించే వివిధ స్కీంలను పేద బీసీ వర్గాలకు అందేటట్టు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న బీసీ విద్యార్థులకు ప్రత్యేక నిధులు జూరు చేసి ఉచితంగా విదేశాల్లో చదువుకొనేందుకు దోహదపడాలని కోరినట్టు బుడుమూరు రాజేష్ తెలిపారు.



## బిసి కమిషన్ పబ్లిక్ హియరింగ్ కు హాజరైన మన నాయకులు

మన శిష్టకరణం నాయకులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు, ఎపి శిష్టకరణం సంఘం అధ్యక్షులు, శ్రీ సదాశివుని కృష్ణ, అసోసియేషన్ అడ్మిన్ సెక్రటరీ & డైరెక్టర్, శిష్టకరణం కార్పొరేషన్; మరియు ఎబిఎస్ కెఎకు చెందిన డాక్టర్ బగ్గం శ్రీనివాస్ పట్నాయక్ గార్ల హృదయపూర్వక కృషిని అభినందిద్దాం. శ్రీకాకుళంలోని జెడ్ పి మీటింగ్ హాల్ లో 25-10-2021 న జరిగిన బహిరంగ విచారణ కోసం శ్రీకాకుళం సందర్శించిన ఎపి వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ శ్రీ జస్టిస్ అంబటి శంకరనారాయణ మరియు సభ్యులు శ్రీ పాక్కి వెంకట సత్య దివాకర్, శ్రీ ఎం కృష్ణప్ప మరియు శ్రీ అవ్వరు ముసలయ్య లను మన నాయకులు కలిసి, ప్రస్తుత బిసి-డి హోదా నుండి సిస్టకరణాన్ని బిసి-ఎలో చేర్చడానికి మరియు సెంట్రల్ ఒబిసి జాబితాలో చేర్చడానికి సిఫార్సు చేయడానికి విజ్ఞాపన పత్రం సమర్పించారు. శ్రీ కిరణ్, కోశాధికారి, శ్రీ ఆర్ వి ఎన్ శర్మ, శ్రీ దవ్విరు వాసు మరియు శ్రీ ఎస్ ప్రకాశరావు మరియు శ్రీకాకుళం జిల్లా, టౌన్ యూనిట్ల ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నూతన దంపతులకు దీవెనలు

గౌరవ ఆహ్వానం మేరకు సింహాచలం లో గల సింహాద్రి కళ్యాణమండపం లో నిరాడంబరం గా జరిగిన చినగొడబ భవాని గారి కుమార్తె ఝాన్సీ వివాహంకు కంచరపాలెం శిష్ట కరణం నాయుకులు శ్రీ బలివాడ అప్పలనరసయ్య గారు, సెక్రటరీ శ్రీ బలివాడ హరిబాబు గారు, శ్రీ బానూరి శ్రీనువాసురావు పట్నాయక్ గారు, దామోదర్ గారు, శిష్టకరణం మరో ప్రముఖులు శ్రీ మురహరిరావు సింహగిరి పట్నాయక్ గారు హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించడము జరిగింది.



## విజేతలు కు సన్మానము

విజయనగరం జిల్లా గజపతినగరం పట్టణంలో పాల్తేరు వారి కళ్యాణ మండపంలో 24-10-2021 ఆదివారంనాడు గజపతినగరం శిష్టకరణ సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎన్నికలలో విజేతలయిన జడ్ పిటిసి మరియు యంపిటిసి సభ్యులందరికి ఘనంగాసన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి పెద్దలు షిరిడీసాయిబాబా గుడివ్యవస్థాపకులు, శిష్టకరణసంఘం ప్రధానసలహాదారులు గౌరవనీయులైన శ్రీ పిజిజే మోహన్ రావుగారుఅధ్యక్షత వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గౌరవనీయ గజపతినగరం యమ్ యల్ యే శ్రీ బొత్స అప్పలనరసయ్యగారు హాజరయారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రశిష్టకరణసంఘం ఉపాధ్యక్షులు శ్రీ బగ్గాం సుధాకర్ పట్నాయక్ గారు, శ్రీ రేగ సురేష్ గారు, శ్రీ యం పి గౌరీశ్వరరావుగారు, శ్రీ రేగులవలస ఆనంద్ పట్నాయక్ గారు, శ్రీ పాల్తేరు సందీప్ కుమార్ అధ్యక్షులు, శ్రీ బగ్గాం రామోజీరావు, ప్రధానకార్యదర్శి గజపతినగరంసంఘం తదితర నాయకులు హాజరయినారు.

సమావేశంలో ముందుగా కీ.శే వై యస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



## నవరాత్రి ప్రసాద వితరణ

7-10-2020 తేదీలలో విజయవాడలో ఫిజికెం ఫౌండేషన్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేసినందుకు మన శిష్టకరణం నాయకుడు, కృష్ణా జిల్లా శిష్టకరణం సంఘం అధ్యక్షుడు, మెడికల్ రిటైలర్ మరియు హోల్‌సేలర్ మరియు పంపిణీదారు, పరోపకారి శ్రీ గుమ్మా ఉమాశంకర్ రావు పట్నాయక్ గారికి లేఖ అభినందనలు. శ్రీ కనకదుర్గ ఆలయంలో మొదటి రోజు ఉత్సవాల సందర్భంగా. అదే విధంగా దుర్గా నవరాత్రులలో మొత్తం తొమ్మిది రోజులలో, ప్రతిరోజూ ఒక రకమైన ప్రసాదం ఇలా తొమ్మిది రకాల ప్రసాదాలు భక్తులందరికీ పంపిణీ చేశారు.



# సౌభ్రాతృత్వ పుట —ఒడిశా

## డా. భీమారావుకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

ఇంజినీరింగ్, సైన్స్ మరియు మెడిసిన్‌పై అవార్డ్ విన్నర్స్ 2021 కోసం అంతర్జాతీయ శాస్త్రవేత్తల కాన్ఫరెన్స్ 12 నవంబర్ 2021న చెన్నైలో మన శిష్టకరణం శాస్త్రవేత్త మరియు భువనేశ్వర్ శిష్టకరణ సంఘం అధ్యక్షుల కి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రదానం చేయబోతోంది.





## హైకోర్టు న్యాయమూర్తిగా శ్రీ ఆర్ కే పట్నాయక్ ప్రమాణ స్వీకారం

శ్రీ రాధా కృష్ణ పట్నాయక్ (బాబీ), భువనేశ్వర్ కు చెందిన విజయా మరియు మురళీ పట్నాయక్ పెద్ద కుమారుడు, ఒడిశా గౌరవనీయ హైకోర్టు న్యాయమూర్తిగా 19 అక్టోబర్ 2021న ప్రమాణ స్వీకారం చేయడం మన అందరికీ గర్వకారణం. రాబోయే సంవత్సరాల్లో అతను సుప్రీంకోర్టు న్యాయమూర్తి కావాలని మనమందరం కోరుకుందాము.



## సైకితశిల్పి శ్రీ సుదర్శన్ పట్నాయక్ దుర్గ ప్రతిమ

ప్రముఖ సైకతశిల్పి శ్రీ సుదర్శన్ పట్నాయక్ మరోసారి అలంకరణతో మన ముందుకి వచ్చారు... దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా... 12 రకాల కూరగాయలతో అమ్మవారి సైకత శిల్పాన్ని అందంగా తీర్చిదిద్దారు... శిల్పానికి చేసిన అలంకరణ చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది...




# సౌభ్రాతృత్వ పుట —పశ్చిమ బెంగాల్

## పశ్చిమ బెంగాల్ లో దుర్గా పూజ

నవరాత్రి సమయంలో దుర్గా దేవి గౌరవార్థం పశ్చిమ బెంగాల్ లో జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగలలో దుర్గా పూజ ఒకటి.

ఇది 10 రోజుల పాటు జరుపుకుంటారు, అయితే ఆరవ రోజు నుండి తొమ్మిదవ రోజు వరకు దుర్గా దేవి యొక్క గొప్ప విగ్రహాలతో ఉన్న పండాలు సందర్శకుల కోసం తెరిచి ఉంటాయి. విజయ దశమి అని కూడా పిలువబడే పదవ రోజు విగ్రహము యొక్క విసర్జన (నీటిలో ముంచడం) ను అతి వైభవంగా ఊరేగింపులతో నిర్వహిస్తారు. పండుగ యొక్క చివరి ఐదు రోజులు చాలా ముఖ్యమైనవి. వీటిని వరుసగా "షష్ఠి", సప్తమి", "అష్టమి", "నబమి", "దశమి" అని పిలుస్తారు. ఈ రోజుల్లో ప్రతి దినం ప్రత్యేక పూజ ఉంటుంది మరియు సాయంత్రం "షొంధి పుజో" అని నిర్వహిస్తారు. "ఢాకీలు" అనబడే డోలుకొట్టేవారి ఢంకా వాద్యాలతో మరియు పూజారుల పవిత్ర మంత్రాలతో నిండిన వాతావరణం ఉంటుంది. దేవి పూజలకు మండుతున్న సువాసన గల బొగ్గు మరియు ధూపం యొక్క చిన్న పాత్రలతో "ధునుచి నాచ్" అని పిలువబడే ఒక ప్రత్యేక నృత్యం చేస్తారు.

ఎన్ని ఎక్కువ విగ్రహాలను సందర్శిస్తే, దేవి ప్రసన్నమై ప్రజలకు అన్ని ఆశీర్వాదాలు ఇస్తుందని నమ్ముతారు. కాబట్టి, రాష్ట్ర ప్రజలు తెల్లవారుజాము నుండి రాత్రి పొద్దుపోయే వరకు వివిధ విగ్రహాలను సందర్శించి ఈ "ఠాకూర్ దర్శనం" లేదా ఆశీర్వాదం కోరడం జరుగుతుంది. విజయ దశమి అని కూడా పిలువబడే చివరి రోజు దసరా నాడు దుష్ట రావణ విగ్రహాన్ని తగలబెట్టడం ద్వారా "చెడుపై మంచి విజయం" ప్రతీకాత్మకంగా జరుపుకుంటారు.

*- ఎపిఎస్ కెవి విజ్ఞాన వేదిక వాట్సప్ గ్రూపులో శిల్ప గారి పోస్ట్*









# సౌభ్రాతృత్వ పుట —ఛత్తీస్ గఢ్



## రాయ్ పూర్ లో లక్ష పారాయణం

'మా లలితాంబిక' ఆశీస్సులు మరియు మేడమ్ పెరి అరుణ (ప్రపంచ రికార్డ్ హోల్డర్) మార్గదర్శకత్వంతో, పలు శిష్టకరణం మహిళలు 'లలిత సహస్ర నామ స్త్రోత్రం' (లక్ష పారాయణం) పూర్తి చేశారు. నవరాత్రి సమయంలో తిలక్ భారతి ఉన్నత పాఠశాలలో ఇది చాలా బాగా నిర్వహించబడింది. ఇది పంచమి కావడంతో, మహిళలు ఎరుపు అంచుతో తెలుపు రంగు సాంప్రదాయ దక్షిణ భారత చీరలను ధరించాలని నిర్ణయించుకున్నారు.

శ్రీ మాత్రే నమహా!





## భిలైలో రామ్ లీలా



ఛత్తీస్ గఢ్ లోని భిలాయ్ లో 'రామ్ లీలా' వేడుకలు జరుపుకున్నారు. విశాలమైన బహిరంగ మైదానం మధ్య 'రావణ్', 'మేఘనాథ్', 'కుంభకరణ్'లను ప్రతిబింబించే భారీ రంగురంగుల దిష్టిబొమ్మలను నిర్మించారు. అక్కడ సందర్శించిన వారికి అది కనులవిందు చేసింది.

## బిలాస్ పూర్ దుర్గా పూజ విశేషాలు

ఛత్తీస్ గఢ్ లోని బిలాస్ పూర్ లో దుర్గా పూజ అత్యంత ముఖ్యమైన పండుగ. బెంగాలీల దుర్గా పూజ యొక్క కొన్ని సంగ్రహావలోకనాలు ఇక్కడ కనిపిస్తాయి. ఈ పండుగను బెంగాలీలు మాత్రమే కాకుండా ఇక్కడి ప్రాంతీయులు చాలా మంది జరుపుకుంటారు. 'మా దుర్గా పరిక్రమ' చాలా ఆసక్తికరంగా ఉంటుంది. పూజా ఉత్సవం 'నవరాత్రి' ఆరవ రోజు అంటే 'సోష్టి' నుండి ప్రారంభమయి, 'విజయ్ దశమి' సందర్భంగా 'సింధూర ఖేలా'తో ముగుస్తుంది. 'సుభో బిజోయ్'తో ఒకరినొకరు పలకరించుకుంటారు, తరువాత 'విసర్జన' జరుగుతుంది.



# సౌభ్రాతృత్వ పుట —ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## ఎఐపిఎస్ కెఎ వార్తలు

2021 అక్టోబర్ 1వ తేదీన, ఎఐపిఎస్ కెఎ వారి "శిష్ట వెలుగు" - 'ది వాయిస్ ఆఫ్ సిస్టకరణమ్స్" ఆన్ లైన్ న్యూస్ లెటర్ యొక్క 3వ ఎడిషన్ విడుదల చేయబడింది, దీనిలో 41 పేజీలు ఉన్నాయి.

వివిధ గ్రూపుల టీమ్ సభ్యులు, పాల్గొనేవారిని ప్రోత్సహిస్తూ గ్రూపులను ఉత్సవాలతో ఉత్తేజకరమైనదిగా చేయమని కోరారు. 'ప్రతి రాష్ట్రంలోని భారతీయులు ఒక పండుగను జరుపుకోవడంలో ఒక విభిన్న విధానం ఉంటుంది. వచ్చి మీ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించండి!' అని వారు ప్రేరేపించారు. (దసరా/ దుర్గా పూజ/ నవరాత్రి/ బతుకమ్మ పండుగలకు)

2 అక్టోబర్ '21న గాంధీ జయంతి సందర్భంగా సాయి చేతన్ చిత్రలేఖనం ప్రశంసలు పొందింది.

దుర్గా పూజ కు: శ్రీమతి శిల్ప పశ్చిమ బెంగాల్ లోని ఖరగ్ పూర్ లో వేడుకల చిత్రాలను మరియు పండుగ విశేషాలు సభ్యులతో పంచుకున్నారు.

బతుకమ్మ పండగ కు: శ్రీమతి స్వర్ణ, మాస్టర్ ఇషాంక్ ప్రసాద్ హైదరాబాద్, ఉప్పల్ స్టేడియం, తెలంగాణలో వేడుకల చిత్రాలను పంచుకున్నారు.

దసరా పండుగ కు: సభ్యులను 5 లైన్లు వ్రాయమని ప్రోత్సహించారు. చాలా మంది పాల్గొన్నారు.

గర్బా లేనిదే నవరాత్రి వేడుకలు అసంపూర్ణం, గర్బా వస్త్రధారణ లేనిదే గర్బా అసంపూర్ణం. పిల్లలు తమ చిత్రాలను పంచుకున్నారు. మోనాల్ మరియు నైత్రిషా తమ చిత్రాలను పంచుకున్నారు.

బాల వేదికా వాట్సప్ గ్రూపును టీమ్ సభ్యులు వినూత్న దీక్షతో యాక్టివేట్ చేశారు.

ఎఐపిఎస్ కెఎ అక్టోబర్ 26న కటక్ లో ప్రత్యక్ష సమావేశాన్ని నిర్వహించింది.















# సౌభ్రాతృత్వ పుట —కలం స్నేహితులు

## కార్యక్రమాల సమీక్ష

గుర్తుకు వచ్చే విషయాలన్నీ మన జ్ఞాపకాలే

మంచి పనులు చేస్తున్న సందర్భాలలో చెడ్డ ఆలోచనలు వస్తాయి... ఎందుకు ఈ పరిస్థితి వస్తుంది వాటికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వలన అలా గుర్తుకు వచ్చే ప్రతీ విషయాలన్ని మన జ్ఞాపకాలే.

మనం చేద్దాం అనుకున్న ప్రతి కార్యక్రమం జ్ఞాపకంగా చేయాలనుకోవడం మరో జ్ఞాపకం ఇటువంటి కార్యక్రమాలు అన్నీ కావాలి అనుకుంటేనే జ్ఞాపకాలుగా ఏర్పడ్డయి

మనం చేద్దాం అనుకున్నవి చేసినవి మనకు జ్ఞాపకం గా వస్తుంటాయి ఇటువంటి కార్యక్రమాలు మన కలం స్నేహితులు కళావేదికలో జరుగుతున్నంతసేపు మన జ్ఞాపకాలే మన జిజ్ఞాస కి మరో పేరుగా రూపాంతరం చెందింది ఇటువంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రస్తుత తరుణంలో కలం స్నేహితుల కళావేదిక లో ప్రముఖ అడ్మిన్ అయినటువంటి శ్రీ కరకవలస గౌరీ ప్రసాద్ గారి సేవలు మరువలేనివి

ప్రముఖ చిత్ర కవిత నిర్వాహకుడిగా దేశవిదేశాల్లో ఎనలేని పేరు ప్రఖ్యాతలు వస్తున్న ఈ కార్యక్రమాన్ని చక్కని చిత్రానికి సిత్రాలు చూపించే చిత్రాంగుడు శ్రీ గౌరీ ప్రసాద్ గారికి కలం స్నేహితుల కళావేదిక బూరె గౌరవం...

వారం వారం సోమవారం అరితేరిన సాహితిపుంగవుల చేత సాహిత్యభిలాషతో ముందుకు వెళదాం అనుకున్న అభ్యాసకులకు మెలుకువలు చక్కని పదయోగం తో నేర్చుకొనే సాహిత్య కార్యక్రమం గౌరి ప్రసాద్ గారి నిర్వహన లో జరగడం అభినందనీయం

మంగళవారం సొంత కవితలు చక్కనివి సునాయాసంగా అర్థమయ్యేలా వ్రాస్తున్న సభ్యులకు కలం స్నేహితుల కళావేదిక శుభాభినందనలు

బుధవారం చిత్రకవితల... సి త్రాలు...

గురువారం దత్తపది... న్యస్తాక్షరి... ఈ కార్యక్రమం కూడా చక్కని పదాల అలంకరణ అలకరింపు ఇదీ మన గౌరికి దక్కే గౌరవమే... సహ అడ్మిన్స్ పర్యవేక్షణ లో చక్కని కార్యక్రమంలు... అందరకి ఈవేదిక ధన్యవాదములు తెలియజేస్తుంది

శుక్రవారం పాటలు, సంగీత భరితమైనా చక్కని కళాకదంబర కార్యక్రమంలు.

శనివారం సభ్యులేల్లరు తమకు నచ్చిన సాహిత్య కార్యక్రమంలు...


ఆదివారం ఇది కూడా అడ్మిన్స్ ఛాయిస్ లో గౌరి నిర్వహణ లో అడ్మిన్స్ పర్యవేక్షణ లో చక్కని కార్యక్రమంలు...

ఇంత చక్కని వేదిక లో జరిగే ప్రతీ కార్యక్రమం తిలకించే అదృష్టం నాకున్నందుకు ఈ కలం స్నేహితులు కళావేదిక కు శిరస్సువంచి ప్రణామములు తెలియసేస్తున్నాను..

*హరిబాబు బలివాడ*

## చిత్ర కవితలు

చిత్ర కవితలు అక్టోబర్ మాసంలో ఆద్యంతం అలరించాయి... విజయవాడ కనకదుర్గ అమ్మవారు రిక్షా ఎక్కిన యదార్ధ ఘటన, ప్రభుత్వ అధికారులు సమావేశ ము గ్రామస్థులతో ఒక వటవృక్షమే వేదిక, అందాల బాలుడు వేదపఠనం, బిచ్చగాడికి, కూలి పని చేసుకునే అవిటివాడికి మధ్య వ్యత్యాసం.. మొదలైన చిత్రాల తో ప్రతి చిత్రానికి 45 మందివరకు కవితలు రచించి రంజింపచేశారు.










## వారం.. వారం.. సోమవారం

ప్రతి సోమవారం గ్రూప్ కి సెలవు కాబట్టి... ఆరోజున పోస్టులు ఉండవు కనుక అదేరోజున గౌరవ సభ్యకవులలో ఆరితేరిన సాహితీపుంగవులు, కవులు పెద్దవారు, సాహిత్యాభిలాశ తో ముందుకు వెల్దామనుకున్న అభ్యాసకులకు వారి వారి విలువైన సూచనలు, కథలు, కవితలు, రచన చేయాలంటే మెళకువలు, రక రకాల ప్రక్రియలు తెలియచేస్తే కొత్తవారు, మరియు సాహితీ ప్రయాణం చేస్తున్నవారు తెలియని విషయాలు తెలుసుకుని వారి వారి రచనా శైలినిమెరుగు పరచుకోడానికి ఉపయోగ పడుతుందని... గత రెండు వారాలుగా

వారం వారం సోమవారం

అనే కార్యక్రమం పెట్టాను. కారణం ఆరోజున అడ్మిన్ అండర్లో ఉంటుంది. ఏ ఇతర పోస్టులు ఉండవు కనుక అభ్యాసం చేయుటకు ఆటంకం ఉండదు అనేది నా అభిప్రాయం. పెద్దలు కవులు.. వారిరచనా అనుభవాలను, మీరు పంపించిన సలహాలు సూచనలు మీ విషయాలు సభ్యులకు తెలియచేసి, ఈ కార్యక్రమం చేయడంలో ఉద్దేశం.

రాయడానికి అందరూ ఉత్సాహం చూపుతున్నారు. మంచి మెలకువలు తెలుసుకుంటే... ఇంకా బాగా రాయగలరని ఆశిస్తున్నాను.

నా వాట్స్ అప్ నెంబర్.. 9440326093 పెద్దలు పంపిస్తే...

వివరణతో మీ విషయాలు తెలియచేస్తూ పోస్ట్ చేస్తాను...

సహకరించి అందరూ చక్కగా రాయటానికి ఈ కలం స్నేహితులు కళావేదిక ద్వారా చేయూత నివ్వండి..

నమస్కారాలుతో

మీ

*గౌరిప్రసాద్ కరకవలస*

*అడ్మిన్ బృందం*

# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | మానస |
| ఇంటిపేరు | ఉద్దండరావు |
| తండ్రి పేరు | యు.రమేష్ |
| గోత్రం | నాగంగ్యష |
| పుట్టిన తేది | 20-Oct-1982 |
| నక్షత్రం | మాఘ |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | మంచి కుటుంబం నేపధ్యం; |

| | |
|---|---|
| పేరు | సంఘ మిత్ర |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | దివంగత బి.రవీంద్ర |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 21-Aug-1977 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | పోటీ పరీక్షలు రాస్తున్నారు |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | తెలుగు రాష్ట్రాలు, స్నేహపూరితమైన |

| | |
|---|---|
| పేరు | సుభిత |
| ఇంటిపేరు | సదాశివుని |
| తండ్రి పేరు | ఎస్.నాగేశ్వరరావు |
| గోత్రం | శ్రీవత్స |
| పుట్టిన తేది | 4-Apr-1984 |
| నక్షత్రం | మృగశిర |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | హెల్త్ సొల్యూషన్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఆంధ్ర, హైదరాబాద్, బెంగళూరు |



| | |
|---|---|
| పేరు | నితేష్ |
| ఇంటిపేరు | పట్నాయక్ |
| తండ్రి పేరు | భవానీ శంకర్ పట్నాయక్ |
| గోత్రం | ఉల్లుకేశ్వర |
| పుట్టిన తేది | 28-Oct-1992 |
| నక్షత్రం | పూర్వ ఫల్గుణి / పుబ్బ |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రభుత్వోద్యోగి బ్యాంక్ ఆఫ్ బరోడ |
| పనిచేసే స్థలం | హల్దియా, WB. |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఏదైనా డిగ్రీ; |

| | |
|---|---|
| పేరు | దుష్యంత్ కుమార్ |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | తిరుపతి వెంకటరావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 4-Dec-1991 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | విశాఖపట్నం |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | ఏదైనా స్నేహపూర్వక, హోమ్ మేకర్ |

| | |
|---|---|
| పేరు | అరుణ్ సాయి |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి.జగదీశ్వరావు |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 9-Oct-1984 |
| నక్షత్రం | కృతిక |
| ఎత్తు | 5' 9" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి రమ్కి మెటిక్స్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఇంగ్, ఉద్యోగం, హైదరాబాద్ |

| | |
|---|---|
| పేరు | సంతోష్ ప్రవీణ్ |
| ఇంటిపేరు | రెగులవలస |
| తండ్రి పేరు | ఆర్.రామోహనరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 21-Aug-1988 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5' 9" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి భారతదేశం యొక్క చెల్లింపులకు |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | స్నేహపూర్వక కుటుంబం; |

| | |
|---|---|
| పేరు | చంద్రశేఖర్ |
| ఇంటిపేరు | కుప్పిలి |
| తండ్రి పేరు | దివంగత కె.రామమూర్తి |
| గోత్రం | ఉలికేశ్వర |
| పుట్టిన తేది | 28-Feb-1992 |
| నక్షత్రం | ఆరుద్ర |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి యాక్సిస్ బ్యాంక్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | డిగ్రీ, పాన్ |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికి. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

## ప్రతిభాస్థలి

# కళామతల్లి ముద్దు బిడ్డ మ్యాజిక్ సాగర్

అమ్మ: శ్రీమతి నందిగాం సరస్వతమ్మ గారు, నాన్న: శ్రీ నందిగాం సత్యన్నారాయణ గారు, గురువు గార్లు గౌ. శ్రీ సంపతిరావు నాగేశ్వరరావు గారు గౌ.శ్రీ.ఆలీ గారు.

ఒక పల్లెటూరు తర్రవానిపేట గ్రామం, నరసన్నపేట మండలం, శ్రీకాకుళం జిల్లాలో జన్మించిన హరిభాస్కరరావు (మేజిక్ సాగర్) మొదట్లో చిత్రలేఖనం, శిలాఫలకాలు, కంప్యూటరైజ్డ్ స్టిక్కరింగ్, స్క్రీన్ ప్రింటింగ్, డాన్స్, సింగింగ్ మొదలగు కళల కళాశాల నరసన్నపేట లో స్థాపించి మంచి గుర్తింపు పొందారు. తన కళా ప్రతిభను మెచ్చి పలు సంస్థలు ఎన్నో పురస్కారాలు,ప్ర శంశాపత్రాలు అందించి "బహుముఖ ప్రజ్ఞాశాలి"గా బిరుదు నిచ్చాయి. అప్పటినుండి మరెన్నో కళలు నేర్చుకోవాలన్న తపనతో మేజిక్ షో, మిమిక్రి, మాట్లాడే బొమ్మ, డాన్స్, రచన, మొదలగు కళలు నేర్చుకుని మూడు రాష్ట్రాలలో అనేక ప్రదర్శనలు ఇచ్చి అనేక సార్లు సన్మానింపబడ్డారు.

### సాంఘిక నాటకాలపై రాణింపు

ఇతనికి చిన్నతనం నుండి నటనపై చాలా ఆసక్తి. 12 సాంఘిక నాటకంలు, 10 లఘు చిత్రాలు నటించి గౌ. శ్రీ పందిరి బాలామురళి గారు సహాయంతో ఉత్తమ కమేడియన్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పలు టి.వి ఛానెల్స్ లో ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు.

### సినీరంగ ప్రవేశం

ఇతను సతీమణి శ్రీమతి రమాదేవి, ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో హైదరాబాద్ వెళ్లి ఖైదీ నెంబర్ 150 మొదలగు 10 సినిమాలలో, సీతామాలక్ష్మి మొదలగు 15 సీరియల్లో, జబర్దస్థ్ 20 ఎపిసోడ్స్ లో నటించారు. ఈనాడు, సాక్షి వంటి పత్రికా ప్రతినిధులు, ఇతనిని ఇంటికి వెళ్ళి ఇంటర్వ్యూ చేసి తన ప్రతిభను ఎన్నో సార్లు పత్రికలలో ప్రచురించారు.

మేజిక్ సాగర్ గారు, మీరు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దేవుని ఆశీస్సులు మీపై ఎప్పుడు ఉండాలని ఆశ్వీరదిస్తున్నాం.













# ప్రతిభాస్థలి

## బాల కళాకారిణి కుప్పిలి రోషిని

చి|| కుప్పిలి రోషిని ముంబై మహారాష్ట్రకు చెందిన 12 సంవత్సరాల (7వ తరగతి) చిన్నారి. ఆమెకు డ్రాయింగ్, పెయింటింగ్, బేకింగ్ మరియు రంగోలి తయారీ అంటే ప్రాణం. మార్షల్ ఆర్ట్స్, యోగా, ఫోటోగ్రఫీ పట్ల కూడా ఆమెకు మక్కువ ఉంది. హార్స్ రైడింగ్ ఆమె సాధించదలచిన సరికొత్త లక్ష్యం. ఆమె ముంబైలోని జుహులోని నలందా కళా కేంద్రం నుండి 5వ సంవత్సరం అభ్యసిస్తున్న భరతనాట్య నృత్యకారిణి.

ఆమె ముంబైలోని మలాడ్ లోని ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో చదువుతోంది, అక్కడ ఆమె వివిధ కేటగిరీల్లో అనేక సర్టిఫికేట్ లను సాధించింది. ఆమె ర్యాన్ ప్రిన్సెస్ మరియు ఆల్ రౌండర్ అవార్డును గెలుచుకుంది. ఆమె చదువులో ప్రతిభావంతురాలు, జంతు ప్రేమికురాలు మరియు ప్రకృతిలో గడపడానికి, అన్వేషించడానికి ఇష్టపడుతుంది. మంచి భరతనాట్యం నృత్యకారిణిగా ఉండి ప్రపంచ వ్యాప్తంగా ప్రయాణం చేయాలనేది ఆమె ఆశయం.

ఆమె శ్రీ విజయ్ కుప్పిలి మరియు శ్రీమతి ఉషా కుప్పిలి యొక్క పెద్ద కుమార్తె; శ్రీ. శసీ రేఖ మరియు శ్రీ మోహన్ రావు కుప్పిలి (పితృపక్షం); స్వర్గీయ శ్రీ పి.వి.ఎన్. పట్నాయక్ మరియు శ్రీమతి పి.ఎస్. రమ (మాతృపక్షం) యొక్క మనవరాలు. ఆమెకు 2వ తరగతి చదువుతున్న కుప్పిలి రోహిత్ అనే తమ్ముడు ఉన్నాడు.




























## ప్రతిభాస్థలి

# సుజాత బత్తంకి బార్బీ బొమ్మల డ్రెస్సింగ్



తన మరో ఆకట్టుకునే ప్రతిభతో చి॥ సుజాత బత్తంకి 'లేఖ' ద్వారా మరోసారి మీముందు. ఆమె వివిధ రకాల దుస్తులు, ఆభరణాలు మరియు జుట్టు శైలుల శ్రేణిని డిజైన్ చేసి వివిధ బార్బీ బొమ్మలను అలంకరించడంలో ప్రతిభ కనబరుస్తుంది.

వైజాగ్, ఎ.పి.కి చెందిన ఈ అమ్మాయి 8వ తరగతి చదువుతున్నది. ఆమె శ్రీ బత్తంకి రమేష్ మరియు శ్రీమతి అమృత కుమార్తె. శ్రీ బత్తంకి ఎథిరాజులు (పితృపక్షం) మరియు దివంగత శ్రీ హరి భాస్కర్ పట్నాయక్ (మాతృపక్షం) వారి మనవరాలు.

ఆమెకు పెయింటింగ్స్, ఆర్ట్, క్రాఫ్ట్స్, రంగోలి, బాస్కెట్ బాల్ మరియు స్కేటింగ్ లో కూడా ఆసక్తి ఉంది.

















## భువన కరణం


# మరుగును పడిన మహనీయుడు

కీ.శే. శ్రీ అన్నెపు పరుశురాంపాత్రో గారు ( 1857 -1946 )

విద్యాభివృద్ధితోనే పేదరిక నిర్మూలన సాధ్యం అని అనాడే ఎలుగెత్తి చాటిన మహనీయుడు రావ్ బహుదూర్ సర్ అన్నెపు పరుశురామ్ ధాస్ పాత్రో. సంఘ సంస్కర్తగా, మంత్రిగా నిస్వార్ధంతో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. అయితే దురదృష్ట వశాత్తు రాజకీయ నేతలు, పాలకులు ఆయన సేవలను విస్మరించారనే చెప్పవచ్చు. అందుకే ఈతరం వారికి ఆయనను గురించి తెలిసింది. చాలా తక్కువ. బ్రిటిషు పాలకులనుండి"రావ్ బహుదూర్ సర్ అనే బిరుదును అందుకున్న అన్నెపు పరుశురామ్ దాస్ పాత్రలో నాటి గంజాం జిల్లా (నేటి శ్రీకాకుళం జిల్లా కలుపుకొని) బరంపురం దగ్గర లాంగిపల్లె గ్రామంలో 1857 లో పావడు పాత్రో, పారమ్మ పుణ్యదంపతులుకు జన్మించారు.

వ్యవసాయకుటుబంలో పుట్టినా పువ్వుపుట్టగానే పరిమలించినట్లు చిన్నవాడే చదువులో శాబాస్ అనిపించుకున్నారు. మద్రాసులో బి. ఎ. , బి. ఎల్. పూర్తి చేశారు. కళింగ సమాజంలో మొట్టమొదటి పట్టబద్ధుడు ఆయనే బి. యల్. డిగ్రీ పూర్తయిన తరువాత గంజాం జిల్లా ప్యూపిల్స్ అసోసియేషన్ కు అధ్యక్షుడు ఎన్నికయ్యారు. 1920 వరకు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా కొనసాగారు. కనీసావసరాలు తీరని గ్రామీనా ప్రాంతాలలోని ప్రజలు కష్టాలు చూసి చలించిపోయారు. పేదరికాన్ని నిర్మూలించాలంటే ముందుగా విద్యా వ్యాప్తి జరగాలని తలచారు. గ్రామీణ స్వయం పరిపాలనా సంస్థలలో పనిచేసి 26 సంవత్సరాలు విద్యా వ్యాప్తికి కృషిచేశారు.

వైజాగ్ పట్టణం సోషల్ అండ్ ఇండస్ట్రియల్ కాన్ఫరెన్స్ కు అధ్యకృత వహించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 1921 నుండి 1927 వరకు విద్య, ఎక్సయిజ్, ప్రజాపనులు రిజిస్ట్రేషన్ శాఖల మంత్రిగా పనిచేసి అనేక అభివృద్ధి పనులు చేశారు. కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాలువారిని అభిమానంచారు.కోస్తా ఆంధ్రా అభివృద్ధి చెందాలంటే విద్యారంగంలో అభివృద్ధి చెందాలని తలచి విద్యాశాఖ మంత్రిగా ఆంధ్రా యూనివర్సిటీ స్థాపనకు కృషిచేశారు. ఆయన కృషి ఫలితంగా 1926 లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించబడింది. సౌత్ ఇండియా లిబరల్ ఫౌండేషనుకు అధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. బ్రాహ్మణ ఆధిక్యతను నిరసించి వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన జస్టిస్ పార్టీకి నాయకునిగా ఎన్నికై అణగారిన బ్రతుకులుకు ఆశాదీపంగా అభివృద్ధి పనులు చేపట్టారు. మద్రాస్ సైమన్ రిఫార్మ్స్ కమిటి చైర్మన్గా పనిచేశారు. 1930 మార్చి నెలలో జరిగిన అఖిల పక్ష కమిటీకి అధ్యక్షునిగా ఎన్నికై ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు.గ్రామీణ ఆర్ధిక వ్యవస్థను క్షుణ్ణంగా




అధ్యనయనం చేసి 'రూరల్ ఎకనామిక్స్'అనే గ్రంధాన్ని రచించారు.స్థానిక స్వపరిపాలనపై మంచి పట్టున్న పరశురాం పాత్రో 'స్టడీస్ ఇన్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్' అనే గ్రంధాన్ని కూడా రచించారు. 1931 లో జరిగిన నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్)పన్నెండవా సమావేశానికి ప్రత్యామ్నయ సభ్యునిగా ఎన్నికయ్యారు.

*- సేకరణ: జె వి చంద్రబాబు*

# మన సాంప్రదాయ సంపద

## పురాణాలలో శిష్ట కరణాల ప్రస్తావన



శ్లో" కాయస్థః శిష్టకరణాః బ్రహ్మణౌవైనసంశయః
సదాచార జనం హిత్వా రాజన్యః మంత్రిణా స్థితః
**కూర్మ పురాణం

శ్లో" కాయస్థః శిష్టకరణాః సంస్కారిణోయది
తదాతే యోగ్యతామ పూర్విద్వారం బేచవై ద్విజః
***భవిష్య పురాణం

గీ" గౌడ విప్రులగుచు ఘనరాచ కార్య
నిర్వాహకత్వ నిపుణ వైభవమున
శిష్టులై చరింప శిష్ట కరణములని
వాడుచుందురఖిల వసుధ జనులు
**విప్ర వంశం

కం" నరపతి హరిపతి గజపతి
పరకార్య. దురంధర ప్రవర్తకులైనీ
ధరణిం బ్రసిద్ధి గాంచిన
కరణంబులలోన శిష్టకరణ కులజులున్
**నల చరిత్ర

గీ" శిష్ట కరణాభిదానులై హృష్టులగుచు
నిలిచి నృపతుల దయచేత నివ్వటిల్లి
నీతిశాస్త్ర ప్రవీణులై నియమమెసగ
భవ్యలైయుందురుద్యోగ పటిమ గలిగి
***వేద నారాయణ

*సేకరణ: బిఆర్ఎం పాత్రో*

## శిష్టకరణ కథా రచయితలు

మన శిష్టకరణాల సాహితీకారులలో కథా రచయితలు/ కథా రచయిత్రులు గాని వేళ్ళ మీద లెక్కించినంతమందే ఉన్నారు. మిగిలిన ప్రక్రియలకన్నా కథా రచయితలకే చక్కని గుర్తింపు.. శాశ్వత పాఠక ఆదరణ ఉంటుందన్నది సత్యం. మన శిష్టకరణాలలో కీ.శే బలివాడ కాంతారావుగారు పేర్గాంచిన కథారచయిత. వారి వారసత్వాన్ని మనలో ఎక్కువమంది అందిపుచ్చుకోలేకపోయాము. నాకు తెలిసినంతవరకు ఇంకా మనవారిలో ఉన్న కథా రచయితలు:

2) శ్రీ దుర్గుమహంతి మోహనరావు

3) శ్రీ ఆర్ పి పట్నాయక్ (సినిమాలకు కథలు అందించారు..ఉత్తమకథారచయిత అవార్డూ వరించింది)

4) శ్రీ యన్ కే బాబు

5) శ్రీమతి కుప్పిలిపద్మ

6) శ్రీమతి సుజాతాపట్నాయక్ (ఆంగ్లకథారచయిత్రి..బలివాడకాంతారావు గారి అమ్మాయి )

7) శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు

8) శ్రీ బెలగాం భీమేశ్వరరావు

9) శ్రీ సదాశివుని లక్ష్మణరావు

10) శ్రీ డబ్బీరు జానకిరామ్

11) శ్రీమతి బలివాడ తేజస్విని

12) శ్రీ బి వి పట్నాయక్

13) శ్రీ పక్కి రవింద్రనాథ్

14) కీ.శే ఆదివిష్ణు

15) శ్రీ రావుపల్లి వాసుదేవరావు

16) శ్రీ పి ఆర్ యస్ యస్ యన్ మూర్తి

17) శ్రీ పొట్నూరు లక్ష్మణ్ (జియో లక్ష్మణ్ )

18) శ్రీ దధిరావు శ్రీనివాసరావు

19) శ్రీ ఇప్పిలి అప్పల నరసింహం

20) శ్రీ బెహరా వెంకట సుబ్బారావు

21) శ్రీచదలవాడ సత్యనారాయణ

22) శ్రీ ప్రపుల్లచంద్రపట్నాయక్

23) శ్రీ పక్కి బాలకృష్ణారావు

24) శ్రీ బెహరా భాస్కరరావు

25) కీ.శే గణేష్ పాత్రో

26) శ్రీ హెచ్ పట్నాయక్

27) శ్రీ రావిపల్లి నారాయణరావు

27) కీ.శే శ్రీ భోగిల ఆనందరావు పట్నాయక్

మొదలైనవారు..

ఇంకా మనవారిలో కథారచయితలున్నట్లయిన పేర్లు తెలపగలరు

*సదాశివుని లక్ష్మణరావు*

## వివేకచూడామణి



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

వివేకచూడామణి అనేది ఆదిశంకరాచార్యులు అద్వైత వేదాంతంపై వ్రాసిన గ్రంథం. ఇది ఆత్మ విచారణలో జ్ఞాన రత్నము. ఇది అవాస్తవం నుండి వాస్తవాన్ని గ్రహించేలా పాఠకులను ప్రోత్సహిస్తుంది. 3 గుణాలు మరియు శరీరం యొక్క 5 తొడుగులు నిజమైనవి కాదని ఇది నొక్కి చెబుతుంది. నిజమైన అన్వేషకుడు అన్ని ఇంద్రియ వాసనలు అవాస్తవమని తెలుసుకోవాలి. సాక్షి అయిన సచ్చిదానంద బ్రహ్మం మాత్రమే నిజమని తెలుసుకొని, మరియు ఈ ఆత్మావగాహనను ఎల్లప్పుడూ ధారణ చేసి ఉండాలి. అన్ని వస్తువులపై అనాసక్తిని కలిగి వైరాగ్యము కలిగి ఉండడము ఆత్మజ్ఞానానికి మార్గం అని తెలుసుకోవడం ముఖ్యము. నేను మాత్రమే నిజముగా ఉన్నాను అని తెలుసుకోవడము ముఖ్యము. ఆత్మ బుద్ధికి, మనస్సుకు భిన్నము. బుద్ధి ఆత్మపై అతిశయోక్తి చెంది ఉండును. ఆత్మ మాత్రమే నిజమని, బుద్ధి అనేది రూపాంతరము చెందుతూ ఉంటుంది కనుక సత్యము కాదని తెలుసుకొనవలెను. ఆత్మ మాత్రమే స్వయంప్రకాశిస్తుంది మరియు వివిధ రూపాలను మరియు వస్తువులను ప్రకాశిస్తుంది. అన్ని వస్తువులు అవాస్తవికమైనవి మరియు కేవలం మాయతో సృషించబడినవి. యోగి ఆత్మను మరియు అనాత్మ అయిన అహంకారమును విచక్షణ జ్ఞానముతో చూడవలెను. యోగి తనను తానూ తప్పుడు గుర్తింపులతో ఉండరాదు. నిరంతరమూ ఆత్మ స్వరూపము నందే స్థితుడై ఉండవలెను.

జనన మరణ చక్రాల సంసారం నుండి విముక్తి పొందాలంటే, మారుతున్న అన్ని తప్పుడు గుర్తింపులను వదులుకోవాలి. ఏద్దైతే మార్పులేకుండా ఉంటుందో, పుట్టుక లేకుండా, మరియు విభజించబడదో అది అన్నిటికి మూలమైనది. విశ్వం కేవలం అవాస్తవీకమైన లక్షణాల యొక్క ప్రకృతి మాయచే బంధించబడి ఉంది, మరియు అన్నింట ప్రకాశించేది మరియు అన్నింటికీ మూలం, అయిన బ్రహ్మణ్ ఆత్మ స్వరూపము తో ఏకమే అని తెలుసుకొనవలెను. ఈ ఏకత్వమే పరమ బ్రహ్మం, సచ్చిదానంద స్వరూపం. ఆత్మలో స్థితుడై ఉన్న యోగి ఆనందంతో నిండి ఉంటాడు మరియు అన్ని ప్రాపంచిక వస్తువులను అహంకారాలను వదిలివేస్తాడు. ఈ విధంగా నిర్వికల్ప సమాధిని నిర్వహిస్తూ నివసించేవారు విముక్తిని పొందారని అంటారు. అతను కేవలం ప్రారబ్ధ కర్మను నెరవేర్చడానికి జీవిస్తాడు. అతను ప్రాపంచిక కార్యకలాపాలలో పాల్గొనడు మరియు జీవన్ ముక్తుడు అవుతాడు. అతడు కేవలము ఆత్మలో స్థితుడై ఉంటాడు, మరియు ఈ యావత్తు జగత్తుకి మూలము తానే అని తెలుసుకుంటాడు.

ఆత్మ విచారం అనేది ఒక వ్యక్తిని అవాస్తవికత నుండి వాస్తవాన్ని గ్రహించే మార్గం. సాధారణ సాధకులు వివేకా చూడామణిలో పొందుపరచబడిన సత్యాలను శ్రవణ, మనన నిధిధ్యాస ద్వారా సాధన చేస్తూ ఆత్మ జ్ఞానాన్ని గ్రహించవచ్చు. విశ్వం యొక్క మూలము అయినా ఏకైక సత్యం బ్రహ్మణ్ మాత్రమే అని వివేకచూడామణిలో స్పష్టంగా వివరించారు. ప్రపంచం భ్రమకు లోనై ఉంది. ప్రపంచముకి మూలమైన బ్రహ్మణ్ కు మరియు ఆత్మకి మధ్య తేడా లేదు.

# ఐక్యవేదిక విశేషాలు

## ఎప్పటిలాగే వారాంతపు సమావేశాలు

అక్టోబర్ నెలలో 4 సమావేశాలతో ఎప్పటిలాగే ఐక్యవేదిక వారాంతపు శనివారం సమావేశాలు నిర్వహించడం జరిగింది.

అక్టోబర్ 2న, ఒక వినూత్న ఎజెండాతో హాస్యాన్ని విషయంగా తీసుకుని జరిగిన సమావేశంలో, ఎప్పటికీ గుర్తుండేలా సభ్యుల హాస్యభరితమైన చర్చ జరిగింది.

అక్టోబరు 9న డీడ్స్, వీలునామాలు, లిటిగేషన్‌ల సమస్యలను కవర్ చేసే ఆస్తి వివాదాలకు సంబంధించిన చట్టపరమైన సలహాకు సంబంధించిన అంశంతో, ఒక మంచి సెషన్‌ను జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా వక్తగా విశాఖపట్నం న్యాయవాది శ్రీ కప్పిలి మురళీధర్ ఆహ్వానించబడ్డారు.

తర్వాతి శనివారం దసరా పండుగ సమయం కావడంతో ఐక్యవేదిక విరామం తీసుకుంది.

అక్టోబరు 23న, మన కులంలో స్పోకెన్ ఇంగ్లీషు నైపుణ్య అభివృద్ధి ఆవశ్యకతపై ఒక పరిచయ సెషన్‌ను నిర్వహించాము. నిపుణుల సహాయంతో ఆంగ్ల భాషకు సంభందించిన మరిన్ని సెషన్‌లకు ఇది ప్రారంభ సూచకం.

చివరి శనివారం, అక్టోబర్ 30, కాయస్థులు మరియు సంఘంగా శిష్టకరణాలకు కలిగి ఉన్న అనుబంధం అనే అంశంపై బహిరంగ చర్చకు అంకితం చేయబడింది. మన మూలాలను అన్వేషణ ప్రయత్నంలో ఇది చాలా సమాచారాత్మక సెషన్ గా జరిగింది.

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**



చంద్రబాబు జేవీ
80748 00939,
jvcbabu@gmail.com

**ప్రచురణ కర్త**



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533
naraharinath@hotmail.com

**సహ సంపాదకులు**



వందన ఆదివిష్ణు
80560 18566



చంద్రమౌళి డబ్బీరు
70139 42649



అవిలాల శ్రీధర్
70757 35811



రవి కరకవలస
96522 33372

**గౌరవ సంపాదకులు**



సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**ఉప సంపాదకులు**



అనంత ప్రసాద్ డొంకాడ
99634 36716

**ప్రతినిధులు**



నరేష్ దశిమంత్రి
ప్రజా సంబంధాలు
96405 67625



నరసింహారావు మంత్రి
ముఖాముఖీ సమన్వయకర్త
87127 15448



సత్యనారాయణ మూర్తి పి.
ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ
95058 13468



బాల గంగాధర్ మంత్రి
ప. బెంగాల్
90467 86101



మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580



శ్రీనివాస లుంబారు
ఛత్తీస్ గఢ్
78694 79400

## వివిధ కార్యక్రమాల్లో ఐక్యవేదిక సభ్యులు









ఎగువ ఎడమ నుండి సవ్యదిశలో: సురేష్ డబ్బీరు, రాజేష్ అంపోలం, భరత్ వికాస్, దుర్గా చరణ్, చేతన్ కుమార్, సందీప్ కొట్టకి, మరియు శ్రవణ్ రాయగడ.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.